


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతించేందుకు వరుసగా పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. సోమవారం లండన్‌లోని ది లాంగ్లీ, బకింగ్‌హామ్‌షైర్‌లో హిందుజా గ్రూప్ ఛైర్మన్ అశోక్ హిందుజా, ఆ సంస్థ యూరప్ ఛైర్మన్ ప్రకాశ్ హిందుజాతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ముందుగా వారికి వివరించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హిందూజా గ్రూప్‌తో కీలక ఒప్పందం కుదిరింది. దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్లమేర పెట్టుబడులు పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపైనా సంతకాలు చేసింది.

***ఈరోజు లండన్‌లో జరిగిన సీఐఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో.. నిర్మాణం నుండి విద్య వరకు విభిన్న రంగాలకు చెందిన నాయకులతో సంభాషించే అవకాశం నాకు లభించింది. ఏపీలో ఉద్భవిస్తున్న అవకాశాలు, సహకార అంశాలపై చర్చించాము. మన రాష్ట్రంలో సహకార అవకాశాలను మరింతగా అన్వేషించడానికి నవంబర్ 14-15 తేదీలలో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సులో మాతో చేరాలని నేను వారిని హృదయపూర్వకంగా ఆహ్వానించాను.***


# ముందుకొచ్చిన హిందూజా

- రూ.20వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్
- లండన్‌లో ఫలిస్తున్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలు
- ఈవీ తయారీ -నెట్వర్క్ ప్లాంట్ల ఏర్పాటుకు అంగీకారం
- విశాఖ విద్యుత్ కేంద్రంలో 1,600 మె.వా. సామర్థ్యం పెంపు
- సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో హిందుజా ఒప్పందం

2



**ఏపీలో రూ.20 వేల కోట్లమేర పెట్టుబడులు పెట్టేందుకు హిందూజా గ్రూప్‌తో ఏపీ సర్కారు చేసుకున్న ఒప్పందంలో సీఎం చంద్రబాబు నాయుడు, హిందూజా గ్రూప్ ఛైర్మన్ అశోక్ హిందూజా తదితలు**



## మానవతామూర్తికి మహా సత్కారం

- ***నారా భువనేశ్వరికి నేడు డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్***
- ***ప్రజాసేవ విభాగంలో ప్రదానం చేయనున్న ఐవోడీ***

ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రతిష్ఠాత్మక డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు-2025 అందుకోనున్నారు. ప్రజాసేవ, సామాజిక రంగాల్లో ఆమె చేసిన విశేష సేవల్ని గుర్తిస్తూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) మంగళవారం ఈ పురస్కారాన్ని అందచేయనుంది. లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్ వేదికగా జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ పురస్కారం అందుకుంటారు. ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో ఛైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇన్షియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా, సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వీ, గోయెంకా గ్రూపు సంస్థల ఛైర్మన్ సంజీవ్ గోయెంకావంటి ప్రముఖులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. హెరిటేజ్ ఫుడ్స్, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డునూ ఆ సంస్థ ఎండీ హెూదాలో అదే వేదికపై భువనమ్మ అందుకోనుండటం అభినందనీయం, చారిత్రక ఘట్టం!

**(ప్రత్యేక కథనం..5వ పేజీలో)**

## లండన్‌లో సీఎం బిజీ

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాల్సిందిగా ఆహ్వానిస్తూ వివిధ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సోమవారం లండన్‌లో భేటీ అయ్యారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి లండన్ వెళ్లినా... రాష్ట్రంలో పెట్టుబడులు, విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించడం కోసం లండన్‌లోని దిగ్గజ సంస్థలకు చెందిన ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిచారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పరిశ్రమలు స్థాపించడంతో పాటు.. జీసీసీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆయా సంస్థల ప్రతినిధులను కోరారు.





2

# టార్గెట్ రూ.9.8 లక్షల కోట్లు

- ***పార్టనర్ షిప్ సమ్మిట్‌లో పెట్టుబడులపై ఏపీ దృష్టి***
- ***ఆ మేరకు పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలకు సన్నద్ధం***
- ***45 దేశాల నుంచి 300మంది ప్రతినిధులు రాక..***
- ***డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్‌వల్లే రాష్ట్రానికి భారీ పరిశ్రమలు***
- ***నవంబర్‌లో పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు***
- ***సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహకాలపై మంత్రి లోకేష్ సమీక్ష***




పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 సన్నాహక ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న ఐటీ మంత్రి లోకేష్. చిత్రంలో మంత్రులు కొండపల్లి, కొల్లు, గొట్టిపాటి

విశాఖపట్నంలో ఈనెల 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతోన్నాం. సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతోపాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామికరంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి? అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి? అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయి. ఈ సమ్మిట్ ద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్కరాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం.

4

## విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

- అబద్ధాలు, విరుద్ధ ప్రకటనలతో మోకాలడ్డు
- వైసీపీపై విరుచుకుపడిన మంత్రి లోకేష్
- పరిశ్రలను తీసుకొస్తే క్రెడిట్ ఇస్తానని ఆఫర్
- కలిసి పనిచేస్తేనే ఏపీ అభివృద్ధి అని హితవు



3

## బీసీలకు దన్నుగా ఆదరణ 3.0



- బడ్జెట్లో రూ.1000 కోట్లు కేటాయింపు
- ప్రతి కుటుంబంనుంచీ ఒక ఎంటర్‌ప్రెన్యూర్
- బీసీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత వెల్లడి

6

## పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

- పారిశ్రామికవేత్తలకు సదుపాయాలు కల్పిస్తున్నాం
- రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- దుబాయ్‌లో మంత్రి నారాయణ

7



# ముందుకొచ్చిన హిందూజా

- రూ.20వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్
- లండన్‌లో ఫలిస్తున్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలు
- ఈవీ తయారీ - నెట్వర్క్ ప్లాంట్ల ఏర్పాటుకు అంగీకారం
- విశాఖ విద్యుత్ కేంద్రంలో 1,600 మె.వా. సామర్థ్యం పెంపు
- సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో హిందుజా ఒప్పందం



లండన్ (చైతన్య రథం): లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతించేందుకు వరుసగా పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమవుతున్నారు. సోమవారం లండన్‌లోని ది లాంగ్లీ, బకింగ్‌హామ్‌షైర్‌లో హిందుజా గ్రూప్ చైర్మన్ అశోక్ హిందుజా, ఆ సంస్థ యూరప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజాతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ముందుగా వారికి వివరించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హిందూజా గ్రూప్‌తో కీలక ఒప్పందం కుదిరింది. దశలవారీగా ఏపీలో రూ.20వేల కోట్లమేర పెట్టుబడులు పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపైనా సంతకాలు చేసింది.

**ప్రధాన ప్రాజెక్టులు:**

విశాఖలోని హిందూజా సంస్థకు ప్రస్తుతమున్న 1,050 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌కు అదనంగా మరో 1,600 మెగావాట్ల వరకు సామర్థ్యాన్ని విస్తరించనుంది. ఒకొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు కొత్త యూనిట్లను స్థాపిస్తుంది. అలాగే రాయలసీమలో భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తుంది. మరోవైపు ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు, లైట్ కమర్షియల్ వాహనాల తయారీ లక్ష్యంగా కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ నెలకొల్పనుంది. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ తీసుకురానుంది.

ఇది రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్ స్థాపనకు అనంతపురం, కర్నూలు, అమరావతిని హిందుజా పరిశీలించనుంది. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్-ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# లండన్‌లో సీఎం బిజీ



- వివిధ పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు వరుస భేటీలు
- ఎనర్జీ, ఏవియేషన్, సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులపై చర్చ
- విశాఖలో భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- వ్యక్తిగత పర్యటనలోనూ సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట

లండన్ (చైతన్య రథం): రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాల్సిందిగా ఆహ్వానిస్తూ వివిధ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సోమవారం లండన్‌లో భేటీ అయ్యారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి లండన్ వెళ్లినా... రాష్ట్రంలో పెట్టుబడులు, విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించడం కోసం లండన్‌లోని దిగ్గజ సంస్థలకు చెందిన ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

పరిశ్రమలు స్థాపించడంతో పాటు.. జీసీసీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆయా సంస్థల ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతంలో ఏయే రంగాలను అభివృద్ధి చేస్తున్నామనే విషయాన్ని వివరించడంతోపాటు... రాష్ట్రానికి ఆదాయం సమకూర్చిపెట్టి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు స్థాపిస్తే... ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక పాలసీలను వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభిస్తున్నామని పారిశ్రామికవేత్తల దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్‌వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై పారిశ్రామికవేత్తలతో భేటీల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా చర్చించారు.

**జీసీసీలు ఏర్పాటు చేయండి...**

పారిశ్రామికవేత్తలతో జరిపిన వరుస భేటీల్లో భాగంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. లండన్‌లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థకు పేరుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం ఆహ్వానించారు. అమరావతి, విశాఖలలో కొత్త టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు సీఎం వివరించారు. 160 గిగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని తెలిపిన చంద్రబాబు... విద్యుత్‌రంగంలో ప్రభుత్వం రూపొందించిన పాలసీలను వివరించారు. అలాగే విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో జరగబోయే భాగస్వామ్య సదస్సుకు ప్రతిపాదనలతో రావాలని ఆక్టోపస్ ఎనర్జీ సంస్థను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ రోల్స్ రాయస్ గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఆ సంస్థ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌తో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏరో ఇంజిన్స్, డీజిల్ ప్రోపెల్షన్ సిస్టమ్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్‌గా రోల్స్ రాయస్ సంస్థకు పేరుంది. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలున్నాయని ఆ సంస్థ ప్రతినిధులకు సీఎం చెప్పారు. ఏపీలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని... ఏపీలో పెట్టుబడులు పెడితే కలిగే ప్రయోజానాలను వివరించారు. అలాగే విశాఖ, తిరుపతిలలో జీసీసీ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు కోరారు. భోగాపురం విమానాశ్రయం సమీపంలోనూ ఏవియేషన్ ఎకోసిస్టం, ఎమ్మార్వో ఫెసిలిటీ ఏర్పాటుకు అవకాశముందని సీఎం వెల్లడించారు.

వరుస భేటీల్లో భాగంగా ఎస్.రాం ఎం.రాం గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీ, శామ్‌కో హెూల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్‌కుమార్ మల్లాయతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈక్రమంలో సెమీ కండక్టర్స్, అధునిక ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుకు ఎస్ఆర్ఏఎం ఎంఆర్ఏఎం గ్రూప్ ఆసక్తి చూపించింది. అలాగే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ రంగంలో పెట్టుబడులకున్న అవకాశాలను ఈ సంస్థలకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ వరుస భేటీల్లో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# జలరవాణాకు పుష్కలంగా వనరులు



- అరుదైన ఖనిజాల వెలికితీతకు యూనివర్సిటీల భాగస్వామ్యం
- పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు రౌండ్ టేబుల్ సమావేశం

లండన్ (చైతన్య రథం): అంతర్గత జలరవాణా మార్గాల ద్వారా అతి తక్కువ వ్యయంతో సరుకు రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని.. ఏపీలో జలరవాణాకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. లాజిస్టిక్ కారిడార్ ద్వారా ఏపీని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నట్టు సీఎం లండన్‌లోని పారిశ్రామికవేత్తలకు వివరించారు. లండన్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు సోమవారం వివిధ పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని.. అలాగే ఈనెల విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో రోడ్డు, రైలు, వాయు మార్గాలతోపాటు అంతర్గతంగా ఉన్న జలవనరుల్లో జల రవాణా ద్వారా సరకు రవాణాపై పని చేసేందుకు ముందుకు రావాలని లండన్‌లోని అరుప్ సంస్థను సీఎం కోరారు. లండన్‌లోని ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ఆరుప్ గ్లోబల్ అఫైర్స్ డైరెక్టర్ జేమ్స్ కెన్నీ, డిజిటల్ రిస్క్ మేనేజ్మెంట్ కంపెనీ అల్తెరిన్, టెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫ్రెడీ వూలాండ్, పీజీ పేపర్ కంపెనీ సీఈఓ పూనమ్ గుప్తా, డబ్ల్యుఎంజి యూనివర్సిటీ నుంచి గౌరవ్ మార్వాహ్, మాంచెస్టర్ యూనివర్సిటీ నుంచి నానోసైన్స్ ప్రొఫెసర్ రాధాబోయా, ఏఐ పాలసీ ల్యాబ్స్ ఫౌండర్ డైరెక్టర్ ఉదయ్ నాగరాజు, ఫ్లుయెంట్ గ్రిడ్ ప్రెసిడెంట్ రత్న గారపాటి, బ్రిటిష్ హెల్త్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధి పాల్ బెంటన్ తదితరులు హాజరయ్యారు. ఏపీలోని టెక్నాలజీ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని.. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందని సీఎం వివరించారు. అమరావతిలోనూ వచ్చే జనవరినాటికి ఏఐ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రారంభం కానుందని తెలిపారు. ఏపీలో ఏఐ వినియోగం, నిపుణుల తయారీవంటి అంశాలతోపాటు ఎకోసిస్టం అభివృద్ధికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే అరుదైన భూగర్భ ఖనిజాల వెలికితీతపై వివిధ యూనివర్సిటీలు కూడా భాగస్వామ్యం వహించాలని తద్వారా వాటిని వెలికితీసి ప్రపంచ అవసరాలకు వినియోగించే అవకాశం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

- అబద్ధాలు, విరుద్ధ ప్రకటనలతో మోకాలడ్డు
- వైసీపీపై విరుచుకుపడిన మంత్రి లోకేష్
- పరిశ్రలను తీసుకొస్తే క్రెడిట్ ఇస్తానని ఆఫర్
- కలిసి పనిచేస్తేనే ఏపీ అభివృద్ధి అని హితవు
- పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్
- క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే కూటమి దృష్టి
- మీడియా ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి



అమరావతి (చైతన్య రథం): ఏపీ అభివృద్ధి బాటన పరుగులు తీస్తుంటే.. కొందరు కులం, మతం, ప్రాంతం ముసుగులో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఐటీ మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి గూగుల్ ప్రకటన తర్వాత వైసీపీ సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు పెట్టడాన్ని ప్రస్తావించారు. "గూగుల్‌వల్ల చెట్లు పెరగవన్నారు. తర్వాత వారి నాయకుడు.. గూగుల్‌ని నేనే తెచ్చానన్నారు. పచ్చి అబద్ధాలు, విరుద్ధ ప్రకటనలతో రాష్ట్ర ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. అటువంటి ప్రమాదకర మూకలపై ప్రజల్లో చైతన్యం రావాలి. ప్రజలన్నీ చూస్తున్నారు. వారికి అన్నీ తెలుసు. ఎవరేం చేస్తున్నారో అనుక్షణం మొత్తం ప్రజల ముందు ఉంచుతున్నాం" అని లోకేష్ వైసీపీపై విరుచుకుపడ్డారు. 14-15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 సన్నాహక ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో.. పలువురి ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1.8లక్షల ఉద్యోగాలు కల్పించామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. "త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. సప్లయ్-డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఏకో సిస్టమ్‌పై దృష్టిపెట్టాం. మా అందరి లక్ష్యం ఒక్కటే... 20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్‌కు వెళ్తున్నాం. నవంబర్‌లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌వల్లే ఇదంతా సాధ్యమైంది. ఆర్సెలార్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్వాలిటీ ఆఫీస్ స్పేసేస్ విశాఖకు వస్తున్నాయి. పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో ప్రభుత్వం, పెట్టుబడిదారులు, ప్రజలు కలిసి వస్తేనే అనుకున్నది సాధించగలం" అని లోకేష్ స్పష్టం చేశారు. "ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా తెలిసిన కంపెనీలకు చెప్పి రాష్ట్రానికి రప్పిస్తే క్రెడిట్ వారికి ఇస్తా. రాష్ట్రం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. అభివృద్ధి చేసుకుందాం. ముందుకు తీసుకెళ్లదాం" అని వైసీపీ సిగ్గుపడే ఆహ్వానాన్ని ఇచ్చారు. "ఇతర రాష్ట్రాల్లో అంతర్గతంగా కొట్టుకుంటారు. బార్డర్ దాటితే రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతారు. దురదృష్టవశాత్తూ మన రాష్ట్రంలో అలా లేదు. కలిసికట్టుగా వెళితేనే అనుకున్నది సాధించగలుగుతాం. వివిధ కారణాలవల్ల ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌లో మనం వెనుకబడి ఉన్నాం. ఇప్పుడు వాటిపైనా దృష్టిసారించాం. ఎడ్యుకేషన్ మంత్రిగా ఇండస్ట్రీ టై అప్ చేసి వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం" అని లోకేష్ స్పష్టం చేశారు.

## పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్

"పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ బలోపేతం చేస్తున్నాం. టూవీలర్ మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్డ్ ప్లాట్ ఫాం ఏర్పాటుచేస్తున్నాం. అన్నీ అందులో ఇంటిగ్రేట్ చేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో గూగుల్, 2028నాటికి ఆర్సెలర్ మిట్టల్, 2026 నాటికి ప్రీమియర్ ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్, ఇతర జీసీసీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. ప్రభుత్వాలు కొనసాగిన చోట రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. అందుకు తెలంగాణా, ఒడిశా రాష్ట్రాలు ఉదాహరణ. ప్రజలు కూడా ఆలోచించాలి. ఓవర్ నైట్ అద్భుతాలు జరగవు. ఐదేళ్ల వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అరాచకపాలన చూశాం. ప్రతిపక్ష ఆఫీసులపై దాడులు, హత్యలు అందరం చూశాం. గతంలో మొదటి పేజీలో ఏరోజు చూసినా అవే వార్తలు వచ్చేవి. ఈరోజు పెట్టుబడులు వంటి పాజిటివ్ న్యూస్ వస్తున్నాయి. రాష్ట్రంలో రోడ్లు బాగుచేశాం, ఇటీవల వర్షాలతో కొన్ని రోడ్లు పోయాయి. ఉభయగోదావరి జిల్లాల్లో వైట్ టాపింగ్ తో పర్మినెంట్ రోడ్లు వేస్తున్నాం. చంద్రబాబునాయుడు అంటే ఒక నమ్మకం, ఒక బ్రాండ్... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలే పెట్టుబడులకు ఉపకరిస్తున్నాయి. ప్రజలు ప్రతిపక్షానికి 11సీట్లు ఇవ్వడంతో ప్రజల మనోభావాలు పెట్టుబడిదారులకు అర్థమయ్యాయి. మాకు అన్ని జిల్లాలు సమానం. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ ఉత్తరాంధ్ర అంతటినీ కవర్ చేస్తుంది. అనంతపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేశాం" అని లోకేష్ మీడియా ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

## క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే మా దృష్టి

"మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్ లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. ప్రజలు ప్రతిపక్షానికి 11 సీట్లు ఇవ్వడంతో ఇన్వెస్టర్లకు కాన్ఫిడెన్స్ వచ్చింది. అరాచక పాలనవల్లే వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. అడ్డగోలుగా మాట్లాడటం వల్లే ప్రజలు అటువంటి తీర్పు ఇచ్చారు. పీపీఏలు రద్దుచేయడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నాం. 10వేల కోట్ల అప్పు మనపై పడుతోంది. ఆ సమస్య ఎలా పరిష్కరించాలో అర్థంకావడం లేదు. పీపీఏలు రద్దుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టారు. దీనివల్ల ఏపీ యువకులు, ప్రజలు నష్టపోయారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగిస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటివి రద్దుచేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని మేం అడగడం వల్లే కేంద్రం రూ.13వేల కోట్ల రాయితీలు ఇచ్చింది. అయితే స్టీల్ ప్లాంట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది" అంటూ.. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్‌ప్లాంట్‌లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

చైతన్యరథం

# టార్గెట్ రూ.9.8 లక్షల కోట్లు

- పార్టనర్ షిప్ సమ్మిట్‌లో పెట్టుబడులపై ఏపీ దృష్టి
- ఆ మేరకు పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలకు సన్నద్ధం
- 45 దేశాల నుంచి 300మంది ప్రతినిధులు రాక..
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్‌వల్లే రాష్ట్రానికి భారీ పరిశ్రమలు
- నవంబర్‌లో పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహకాలపై మంత్రి లోకేష్ సమీక్ష




అమరావతి (చైతన్య రథం): "విశాఖపట్నంలో ఈనెల 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామికరంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి? అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి? అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల నారా లోకేష్ పేర్కొన్నారు. ఈనెల 14-15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్-2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనుల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్ణవ్‌లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారన్నారు. "ఇప్పటివరకు 45దేశాల నుంచి 300మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు వస్తున్నట్టు మాకు సమాచారం ఉంది. సమ్మిట్‌లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్‌లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్‌లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి" అని వెల్లడించారు.

## యువగళంలోనే 20లక్షల ఉద్యోగాల హామీ

"యువగళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.లు నడిచాను. పాదయాత్ర సమయంలో జీడి నెల్లూరు నియోజకవర్గం శివారులో మోహన అనే తల్లిని కలిశాను. బొండాలు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆమె భర్త మద్యానికి బలికాగా, కాయకష్టం చేసుకుని 30 ఏళ్లపాటు పిల్లలను పెంచి పెద్దచేసింది. తమ ఇద్దరి బిడ్డలకు ఉద్యోగాలిస్తే చాలని ఆ తల్లి కోరింది. హలో లోకేష్ కార్యక్రమంలో కూడా యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పాను. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చా. ఆ హామీని నెరవేర్చేందుకు మంత్రులందరం మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులందరం కలసికట్టుగా పనిచేసి బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను తీసుకువచ్చాం. దీనివల్ల గత 16నెలల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తరలివచ్చాయి. సరైన ఎకోసిస్టమ్ లేకపోవడంవల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని గుర్తించాం. తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నా.. వారు స్థానికంగా పనిచేయకపోవడానికి అదే ప్రధాన కారణం. అందువల్లే పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టిపెట్టాం. ఫలితంగా గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు (రూ.10లక్షల కోట్లు) ఏపీకి వచ్చాయి. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ద్వారా రూ.1.5లక్షల కోట్లు, దేశచరిత్రలో అతిపెద్ద ఎఫ్‌డీఐ గూగుల్ 15 బిలియన్ డాలర్లు, నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ 1.25లక్షల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. డొమెస్టిక్ ఇన్వెస్టిమెంట్‌లోనే కాకుండా ఎఫ్‌డీఐలలో కూడా ఏపీ నెం.1గా నిలుస్తూ ముందుకు సాగుతోంది" అని వివరించారు.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల వల్లే పరిశ్రమల రాక


"ఆంధ్రప్రదేశ్‌లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్కరాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టీసీఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యూపవర్‌వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూకట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీకి భారీఎత్తున పెట్టుబడులు రావడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. అందులో మొదటిది అనుభవం కలిగిన సమర్థ నాయకత్వమున్న ఏకైక రాష్ట్రం. చంద్రబాబులాంటి అనుభవం కలిగిన నేత మరే రాష్ట్రంలో లేరు. ఆయనకు నిరూపితమైన ట్రాక్ రికార్డు ఉంది. 1995లో ఆయన సీఎం అయిన దగ్గరనుండి ఎన్నో అద్భుతాలు సృష్టించారు. ఐఎస్‌బీ, సత్యం, కియావంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఆయన నేతృత్వంలోనే వచ్చాయి. చంద్రబాబు విజనరీ లీడర్ షిప్‌వల్లే పారిశ్రామిక ప్రగతి సాధ్యమైంది. గతంలో శంషాబాద్‌కు 5వేల ఎకరాలు ఎందుకు? అని ఎగతాళి చేశారు. ఈరోజు తెలంగాణ ఆదాయంలో 12శాతం ఆదాయం ఎయిర్ పోర్టువల్లే వస్తోంది. అటువంటి విజనరీ లీడర్ షిప్ ఈరోజు ఏపీకే సొంతం. 2వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు మనకు మాత్రమే ఉంది. కేంద్రంలో ప్రధాని మోడీజీ, రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వారి సమన్వయం వల్లే గూగుల్ లాంటి భారీ పెట్టుబడి రాష్ట్రానికి వచ్చింది. మోదీతోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ సహకరించారు. ఎన్ఎండీసీ స్లరీ పైప్ లైన్‌కు కేంద్రం అనుమతించడంతో ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రాష్ట్రంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. 3వది రాష్ట్రంలో అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు. దీనివల్లే పెద్దఎత్తున పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి" అని లోకేష్ వివరించారు.

## అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం

"రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్యాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. మా టార్గెట్ రాష్ట్రంలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు ఏర్పాటు చేయడం. అందుకు అవసరమైన గ్రీన్ ఎనర్జీ, ఎకో సిస్టమ్ తీసుకురావాల్సి ఉంది. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత నిస్తున్నాం. ఆస్ట్రేలియాకి వెళ్లివచ్చాక నాలుగు విదేశీ వర్సిటీలతో చర్చలు జరుపుతున్నాం. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశోధనలకు జేమ్స్ కుక్ యూనివర్సిటీతో, స్పోర్ట్స్ అభివృద్ధికి గ్రిఫిత్ వర్సిటీతో చర్చలు జరుపుతున్నాం. సోలార్ సెల్, క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధికి కూడా ఇతర వర్సిటీలతో మాట్లాడుతున్నాం. ఈసారి మరింత వేగంగా అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో 2.7లక్షల కోట్ల పెట్టుబడులు, 2.5లక్షల ఉద్యోగాలు కల్పించే సంస్థలకు భూమిపూజ చేయబోతున్నాం. ఈ సమ్మిట్ కేవలం ఒప్పందాల కోసమే కాదు.. ఏపీ యువత ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం. ప్రముఖమైన అన్ని సెక్టార్లలో లీడర్‌షిప్ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, ఆగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మా ధ్యేయం. విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్‌గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీవైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# విజయవాడలో వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్





విజయవాడ (చైతన్య రథం): విజయవాడ ఐటీఐ కాలేజ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా హాస్పిటల్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాలు, మంత్రోచ్చారణల మధ్య వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, వీఐపీ, ఏసీ జనరల్ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి లోకేష్‌ను ఆసుపత్రి నిర్వాహకులు ప్రత్యేక జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అందరితో కలిసి మంత్రి ఫోటోలు దిగారు. కార్యక్రమంలో వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ జి లక్ష్మీకుమార్, సీఈవో కె సుధాకర్‌తో పాటు ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్), మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మానవతామూర్తికి మహాసత్కారం!

నిస్వార్థంగా స్వచ్ఛంద సమాజ సేవకు ఉపక్రమించే వ్యక్తులు.. పరోపకార గుణ సంపన్నులు. ప్రస్తుత సమాజంలో -ప్రతిఫలం ఆశించని సమాజసేవకు అంకితమవ్వాలంటే.. అందుకు ధైర్యం కావాలి. నిబద్ధతను అలవర్చుకోవాలి. అస్థిత్వాన్ని వదిలిపెట్టి.. మనిషిని మనిషిగా చూడగలిగే సుద్గుణాన్ని పుణికిపుచ్చుకోవాలి. అలాంటి వ్యక్తులు అరుదు. అరుదైన మానవతామూర్తులను - ఏదోకరోజు సమాజం గుర్తు పెట్టుకుంటుంది. వాళ్లను సత్కరించుకుని.. తమను తాము సత్కరించుకున్నంత సంబరపడిపోతుంది. ఏపీ రాష్ట్ర ప్రజలకు అమ్మలాంటి నారా భువనమ్మ నేడు లండన్ గ్లోబల్ కన్వెన్షన్‌లో అందుకోనున్న అతర్జాతీయ సత్కారం అలాంటిదే. ప్రపంచంలోని కోట్ల మహిళలకు ఆదర్శంగా నిలుస్తోన్న భువనమ్మకు అభినందనం.. అభివందనం.

1997లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జ్ఞాపకార్థంగా ఎన్టీఆర్ ట్రస్ట్‌ను ప్రారంభించారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్లన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో సుమారు మూడు దశాబ్దాలుగా లక్షలాది పేద ప్రజలకు సాయమందిస్తూ.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది ఎన్టీఆర్ ట్రస్ట్. ఆ ఘనతకు కారణం -ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చూపించిన అంకితభావం, దాతృత్వమే. ట్రస్టు ద్వారా వేలాది విద్యార్థులకు ఉచిత విద్య, పేదలకు ఆరోగ్యసేవలు, అత్యవసర రక్తదానం, విపత్తు సాయంవంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు, నిర్వహిస్తూనే ఉన్నారు. సమాజంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'స్త్రీశక్తి' వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇటువంటి సమాజ సేవామూర్తిని ప్రపంచం గుర్తించడం తెలుగు ప్రజలకు గర్వకారణం. తెలుగు మహిళా శక్తికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారు భువనేశ్వరి. ఎప్పుడూ వెలుగుల్లో ఉండే వ్యక్తి కాదు భువనేశ్వరి. కానీ ఆమె చేసిన సేవలు మాత్రం వెలుగులు పంచుతున్నాయి, విరజిమ్ముతున్నాయి. మౌనంగా సమాజ సేవ చేసినా ప్రభావం గొప్పగా ఉంటుందన్న నిజానికి.. ఆమె సాధించిన అవార్డు నిలువెత్తు సాక్ష్యం. ఉత్తమ భారతీయులు అనేకులు అందుకున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు.. 2025 ఏడాదికి భువనమ్మను వరించడం.. తెలుగుజాతి ఖ్యాతి వినీలాకాశానికి ఎగరడమే! బ్రిటన్ రాజధాని లండన్ గ్లోబల్ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కార్యక్రమ వేదికపై భువనమ్మ ఈ అవార్డును నేడు అందుకోనున్నారు. ఒకవిధంగా.. తెలుగు మహిళాశక్తి, ఆంధ్రప్రదేశ్ సేవా సంస్కృతికి ప్రపంచమిచ్చిన అద్వితీయ గుర్తింపు ఇది. అంతే కాదు.. హెరిటేజ్ ఫుడ్స్, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డునూ ఆ సంస్థ ఎండీ హోదాలో అదే వేదికపై భువనమ్మ అందుకోనుండటం అభినందనీయం, చారిత్రక ఘట్టం!

సామాజిక సేవలో నిస్వార్థంగా, స్వచ్ఛందంగా పనిచేస్తున్న మానవతామూర్తిగా ప్రత్యేక గుర్తింపు సాధించారు భువనేశ్వరి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిభావంతులను స్కాలర్‌షిప్‌లతో ప్రోత్సహిస్తున్నారు. సాంకేతిక ఆధారిత విద్యకు ప్రాధాన్యమిస్తూ.. స్మార్ట్ క్లాస్‌రూమ్స్, డిజిటల్ ల్యాబ్స్‌ను అభివృద్ధి చేస్తున్నారు. బ్లడ్ బ్యాంకులు ద్వారా ప్రాణం పోస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ.. వైద్య పరీక్షలు, మందులు అందిస్తున్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు, ప్లాస్మా డొనేషన్ డ్రైవ్స్, ఫుడ్ ప్యాకెట్లు పంపిణీవంటి సేవలు అందించారు. 'స్త్రీశక్తి' ద్వారా స్వయం ఉపాధి, వృత్తిశిక్షణ, ఆర్థిక అవగాహన కల్పించే కార్యక్రమాలు, వ్యాపార నైపుణ్యాలు నేర్పి పేద, గ్రామీణ మహిళలను స్వావలంబనవైపు నడిపిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అత్యవసర సాయమందిస్తూ బాధిత కుటుంబాల్లో ధైర్యం నింపారు. అపరిమిత సేవా భావం, మానవతా ధృక్పథంతో -మానవసేవను జీవనధర్మంగా అనుసరిస్తోన్న అతి కొద్దిమందిలో భువనమ్మది అగ్రస్థానం. ప్రతి సేవా, సామాజిక కార్యక్రమం ఒక కుటుంబాన్ని, గ్రామాన్ని, జీవితాన్ని మార్చగల శక్తిగా నిలుస్తోంది. రాజకీయాలకు అతీతంగా మానవసేవను విస్తరిస్తోన్న నేటితరం మహిళగా, భవిష్యత్ తరాలకు భువనేశ్వరి ఆదర్శం అనడం అతిశయోక్తి కాదు.

సమాజంముందు నిలిచే ఎన్నో సమస్యలను పరిష్కరించేందుకు నిస్వార్థంగా ముందుకొచ్చే వ్యక్తులు అరుదు. అలాంటివారిలో భువనమ్మది అగ్రపీఠం. ఆమె నిర్వహిస్తోన్న సేవలలో ఎక్కడా ప్రదర్శన, ప్రచారార్భాటాలు ఉండవు. ఆడంబరాలకు తావుండదు. నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ.. మౌనమునిలా విద్యుక్తధర్మంతో ముందుకెళ్లే మార్గదర్శులలో భువనమ్మ ఒకరు. ఆమె పనితీరు భారతదేశంలోని వ్యాపారవేత్తలకు ఒక రోల్ మోడల్. అందుకే -ప్రజా హృదయాల్లో ప్రత్యేకస్థానం సంపాదించుకున్న మహనీయురాలికి దక్కిన అపూర్వ గౌరవాన్ని చూసి.. రాష్ట్రం మొత్తం తామే అవార్డు తీసుకున్నంతగా మురిసిపోతోంది. ఆమె వ్యక్తిత్వం ఆధునిక భారతదేశంలో మహిళా నాయకత్వానికి ప్రతీక. సమాజం కోసం నారా భువనేశ్వరి సాగిస్తోన్న స్వచ్ఛంద సేవా యజ్ఞం ఇదేతీరున కొనసాగాలని, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని మనసారా కోరుకుందాం. లండన్‌లో భువనమ్మకు అందనున్న అంతర్జాతీయ అవార్డు.. భారతీయ నారీశక్తికి, సేవాస్ఫూర్తికి లభించిన గ్లోబల్ గుర్తింపుగా సంబరపడదాం. కీర్తికాంక్షకు దూరంగా.. కర్తవ్య నిర్వహణతో భువనమ్మ సాగిస్తోన్న సమాజ సేవ మహాయజ్ఞాన్ని ఆదర్శంగా తీసుకుందాం, అనుసరిస్తూ ముందుకెళ్దాం!

***(లండన్‌లో రెండు అంతర్జాతీయ అవార్డులు అందుకోనున్న నారా భువనేశ్వరికి అభినందనలతో ప్రత్యేక కథనం)***

**- నీరుకొండ ప్రసాద్**

# బీసీలకు వెన్నుదన్నుగా ఆదరణ 3.0

- **బడ్జెట్లో రూ.1000 కోట్లు కేటాయింపు**
- **ప్రతి కుటుంబంనుంచీ ఒక ఎంటర్‌ప్రెన్యూర్**
- **బీసీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
- **బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత వెల్లడి**

విజయవాడ (చైతన్య రథం): బీసీలకు పెద్దపీటవేస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతుంది కూటమి ప్రభుత్వమని రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్‌లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజులపాటు నిర్వహించే వర్క్ షాప్‌ను మంత్రి సవిత ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడుతూ బీసీలు సమష్టిగా కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు నుండి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు పెద్దపీట వేస్తూ వారికి అండగా ఉంటున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు బడ్జెట్‌లో అత్యధికంగా నిధులు కేటాయించారన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలు, వసతి గృహాలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కువ చేశామన్నారు. బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలని వారికి నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది ఎన్టీఆర్ అని, ఆయన స్ఫూర్తితో మళ్లీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఆదరణ 3.0 పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేలా చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘ పెద్దలతో వర్క్‌షాప్ నిర్వహించి చర్చించి వారి అభిప్రాయాలు సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని పారదర్శక అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీ కులానికి చెందిన ఒక్కో కుటుంబనుంచి ఒకరు వ్యాపారవేత్తగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదరణ 3.0 పథకానికి రూ.1000 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయింపులు చేశామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేయడంతో వారు ఎంతో నష్టపోయారన్నారు. బీసీలు వారి కాళ్లపై వారు నిలబడాలన్న ఉద్దేశంతో ఆదరణ 3.0 అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలేనని, మెగా డీఎస్సీలో బీసీ వర్గాలకు చెందినవారు ఎక్కువగా ఎంపికయ్యారని మంత్రి గుర్తు చేశారు. ఆదరణ 3.0 పథక అమలుపై కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు సలహాలు సూచనలను ప్రభుత్వానికి నివేదించి



పథకాన్ని పారదర్శకంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అమలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి సవిత పేర్కొన్నారు.

### మహిళా క్రికెట్ టీమ్‌కు అభినందనలు

ప్రపంచ మహిళా క్రికెట్‌లో భారత్‌ను విశ్వ విజేతగా నిలిపిన ఇండియా టీమ్ సభ్యులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. దేశ ప్రగతిని, గౌరవాన్ని పెంచి మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని వారిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, వారి సంక్షేమానికి యువగళం నారా లోకేష్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మహిళా ప్రపంచ క్రికెట్‌ను ప్రతి ఒక్కరూ వీక్షించే విధంగా ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మనం విశ్వవిజేతగా నిలవాలని నారా లోకేష్ ఆకాంక్షించారన్నారు.

### అవార్డులు అందుకోనున్న భువనమ్మకు అభినందనలు

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమార్తెగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భార్యగా, యువగళం నారా లోకేష్ తల్లిగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న నారా భువనేశ్వరి లండన్‌లో రెండు అవార్డులు అందుకోనున్న సందర్భంగా మంత్రి సవిత అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లోనూ, హెరిటేజ్ సంస్థలో ఎందరికో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నారా భువనేశ్వరి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రి సవిత అభినందించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# చేవెళ్ల రహదారి రక్తసిక్తం

- **ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకరలోడు టిప్పర్**
- **19మంది మృత్యువాత.. 20మందికి గాయాలు**
- **క్షతగాత్రులలో నలుగురి పరిస్థితి విషమం**
- **దిగ్భ్రాంతికి గురైన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు**
- **విచారం వ్యక్తం చేసిన ప్రధాని.. నష్టపరిహార ప్రకటన**
- **ప్రమాద సమాచారంతో దిగ్భ్రాంతికి గురైన లోకేష్, పవన్**
- **మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించిన మంత్రి పొన్నం**
- **మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు.. ఆర్టీసీ రూ.2 లక్షలు**
- **హృదయ విదారకంగా రోధిస్తున్న బాధిత కుటుంబాలు**



చేవెళ్ల (చైతన్య రథం): రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తాండూరు డిపో ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ మీర్జాగూడ సమీపంలో ఢీకొట్టింది. ప్రమాదంలో బస్సుపై కంకర లోడు పడిపోవడంతో.. బస్సులోని పలువురు ప్రయాణికులు కూరుకుపోయారు. ప్రమాదంలో 19మంది మృతి చెందారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తైనట్టు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

సమాచారం తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న ప్రధాని నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్‌లు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. తీవ్ర ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిస్పందిస్తూ.. ఘటనాస్థలిలో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాద వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్, డీజీపీని ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు ఘటనాస్థలికి వెళ్లి పర్యవేక్షించాలని కోరారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించేందుకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారందరినీ కాపాడేందుకు వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని.. హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదంపై మంత్రి పొన్నం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఆర్టీసీ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.. హుటాహుటిని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో ఫోన్లో మాట్లాడారు. అధికారులు ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షలు పరిహారం ప్రకటించిందన్నారు. 'బస్సు ప్రమాదంలో 19మంది మృతిచెందారు. మృతదేహాలకు పోస్టుమార్టం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతోంది. మృతుల్లో పదిమంది మహిళలు, 8మంది పురుషులు, చిన్నారి ఉన్నారు. 14 మృతదేహాలను పోలీసులు గుర్తించి.. ఆయా కుటుంబాలకు సమాచారం అందించారు' అని మంత్రి వెల్లడించారు. మృతుల కుటుంబాలకు ఆర్టీసీ తరఫున రూ.2 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. చేవెళ్ల దుర్ఘటనపై తెలంగాణ ఆర్టీసీ ప్రకటన విడుదల చేస్తూ.. "బస్సు పూర్తి ఫిట్నెస్ ఉంది. డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్టు తేలింది. రోడ్డు మలుపువద్ద అతివేగంతో ఉన్న టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంవల్లే ప్రమాదం సంభవించినట్టు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. తెల్లవారుజామున 4.40 గంటలకు తాండూరునుంచి బయలుదేరిన ప్రైవేట్ హైర్ (పి.హెచ్.బి) ఎక్స్‌ప్రెస్ బస్సును కంకర లోడుతో ఎదురుగా వచ్చిన టిప్పర్ బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సుముందు భాగంతోపాటు ఎడమవైపు భాగం పూర్తిగా ధ్వంసమైంది. డీ కొట్టిన టిప్పర్, బస్సువైపు ఒరిగిపోయి అందులోని కంకర ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక ప్రయాణికులతో పాటు బస్సు డ్రైవర్ దస్తగిరి మృతిచెందారు. ఆర్టీసీ ఎండీ వై నాగిరెడ్డి, హైదరాబాద్ జోన్ ఈడి ఖుస్రో షా ఖాన్, ఇంఛార్జి (ఆపరేషన్స్) ఈడీ శ్రీధర్, రంగారెడ్డి ఆర్ఎం శ్రీలత తదితరులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను ముమ్మరం చేశారు" అని పేర్కొంది.



కంకరలో కూరుకుపోయిన మహిళ..

# పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్

- పారిశ్రామికవేత్తలకు సదుపాయాలు కల్పిస్తున్నాం
- రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- విశాఖపట్నంలో భాగస్వామ్య సదస్సుకు రావాలి
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- దుబాయ్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో భేటీలు
- ఏపీలో పెట్టుబడులకు రెండు కంపెనీల ఆసక్తి



దుబాయ్ (చైతన్యరథం): రాష్ట్రానికి పెట్టుబడుల సాధన లక్ష్యంగా దుబాయ్ పర్యటనకు వెళ్లిన మంత్రి నారాయణ ఈ నెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామి క దిగ్గజాలను ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను దుబాయ్ ఇన్వెస్టర్స్‌కు వివరిస్తున్నారు. దుబాయ్ పర్యటనలో భాగంగా మొదటిరోజు సోమవారం ఉదయం దుబాయ్ ఇండి యా కాన్సుల్ ప్రతినిధులు బి.జి.కృష్ణన్, సెలీనా శశికాంత్‌తో మంత్రి నారాయణ బృందం భేటీ అయింది. దుబాయ్ పర్యటన లో పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి ఎంబసీ ప్రతినిధులకు వివరించారు. ఆ తర్వాత శోభా గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ దత్తతో సమావేశ మయ్యారు. రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో శోభా గ్రూప్ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. ఏపీలో మౌళిక వసతుల కల్పనకు ముందుకు రావాలని శోభా రియాల్టీ గ్రూప్ ప్రతినిధు లను ఆహ్వానించారు. భాగస్వామ్య సదస్సు ద్వారా ఏపీని పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు శోభా గ్రూప్ ముందుకొచ్చింది. మధ్యాహ్నం దుబాయిలో భారత కాన్సుల్ జనరల్ సతీష్ శివన్‌తో లంచ్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముం దుకెళుతున్నాం. సింగిల్ డెస్క్ విధానంలో అన్ని అనుమతులు జారీ చేసి త్వరితగతిన పరిశ్రమలు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఏపీ విధానాలు పరిశీలించి దుబాయ్ పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టేలా ప్రోత్స హించాలని సతీష్ మీనన్‌ను కోరారు. సాయంత్రం కేఈఎఫ్ హోల్డింగ్స్ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ ఫైజల్ కొట్టికోలన్‌తో భేటీ అయ్యారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హెల్త్ కేర్, టెక్నా లజీ రంగాల్లో ఈ సంస్థ అనేక దేశాల్లో వ్యాపారాలు నిర్వహి స్తుంది. వైద్యారోగ్య రంగంలో పెట్టు బడులు పెట్టాల్సిందిగా వారిని కోరారు. వైద్యారోగ్య రంగంలో సీఎం చంద్రబాబు ఆధ్వ ర్యంలో తీసుకొస్తున్న అనేక మార్పులను మంత్రి వివరించారు. విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరై తమ ప్రభుత్వం కల్పిస్తున్న పారిశ్రామిక విధానాలను పరిశీలించాలని సూచించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ శ్రీనివాస్ ఉన్నారు.

## విశాఖ సమ్మిట్‌లో 'టెక్స్‌టైల్స్' ఎంవోయూలు

### రెండు స్టాళ్ల ఏర్పాటుకు నిర్ణయం: చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): విశాఖలో ఈ నెల 14, 15 తేదీ ల్లో జరగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్‌లో టెక్స్‌టైల్స్ రంగంలో ఎంవోయూలు చేసుకోబోతున్న ట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విశాఖ సమ్మిట్‌లో రెండు స్టాళ్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఇండస్ట్రీస్ కార్యదర్శి యువరాజ్‌తో మంత్రి సవిత సోమవారం సమావేశ మయ్యారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో భాగంగా టెక్స్‌టైల్స్ రంగంలో ఎంవోయూలకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఏపీలో టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన పెట్టుబడిదారులను విశాఖ సమ్మిట్‌కు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు..ఎంతమేర పెట్టుబడులు పెడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. విశాఖ సమ్మిట్‌లో భాగంగా ఏపీ పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పెవిలియన్‌లో రెండు స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించా మన్నారు. అందులో ఒక దానిలో ఓడీ ఓపీ అవార్డులు పొందిన వస్త్రాలను, కళా రూపాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరో దానిలో అన్ని రకాల చేనేత దుస్తులు విక్రయించేలా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో చేనేత, జౌళి శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు కృషి
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్
- 21 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు



*విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలను ఆదు కునే లక్ష్యంతో పనిచేస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం సాయంత్రం 21 మంది లబ్ధిదారులకు రూ.14.42 లక్షల విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ తాను ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు విజయవాడ పార్లమెంట్ నియోజక వర్గంలో 350 మందికి లబ్ధిదారులు రూ.3 కోట్లకు పైగా సీఎం ఆర్‌ఎఫ్ సహాయం పొందారని తెలిపారు. ఈ చెక్కులు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, కష్టకాలంలో కుటుంబాలకు కొత్త జీవితం అందించేందుకు అండగా నిలుస్తాయన్నారు. అనా రోగ్య సమస్యలు, ఇతరత్రా అత్యవసరాల సమయంలో ప్రభుత్వ సహాయం ఎంతో పెద్ద తోడ్పాటు అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎంపీ కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తిరువూరు క్లస్టర్ ఇన్చార్జ్ కిలారు శివరామకృష్ణ, తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్, తిరుపూరు పట్టణ 18వ వార్డ్ అధ్యక్షుడు కందిమళ్ల సాయిసుమిత్, తిరువూరు పట్టణ వెంకటేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ తాళ్లూరి శ్రీను, సీనియర్ నాయకుడు గద్దె హరిబాబు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ మన్నె కళావతి, టీడీపీ నాయకులు వి.నరసింహచౌదరి, మాదిగా ని గురునాథం, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జీవీ నరసింహారావు, కోడూరు ఆంజనేయ వాసు పాల్గొన్నారు.*

## ఎంఎస్‌ఎంఈ పార్కుల్లో వసతులపై దృష్టి సారించాలి

- పారిశ్రామిక రంగంలో పురోగతి సాధించాలి
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అభివృద్ధి చేస్తున్న ఎంఎస్‌ఎంఈ పార్కులలో మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టాలని, వీలైనంత త్వరగా నీరు, రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సచివాలయం 5వ బ్లాక్ సమావేశ మందిరంలో ఎంఎస్‌ఎంఈ, ఏపీఐఐసీ అధికా రులతో మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిని వేగవంతం చేయాలని, ఇందుకు తగిన కార్యాచరణ, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు. నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా అధికారుల పనితీరు ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాలను సమర్థవంతంగా నూతన పారిశ్రామిక వేత్తలు వినియోగించుకునే విధంగా ఎప్పటికప్పుడు పనిచేయాలని, వారికి అవసరమైన చట్టప రమైన అనుమతులను జారీ చేసే విషయంలో జాప్యం చేయరాదని సూచించారు. నూతన పారిశ్రామికవాడల్లో నిర్మించిన తలపెట్టిన భవనాలు, ఇతర మౌలికవసతులపైనా దిశా నిర్దేశం చేశారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలకు అనుగుణంగా మన పారిశ్రామిక విధానం ఉండాలని, ఇందుకోసం అవసరమైన మార్పులు చేర్పులతో వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ సీఈఓ విశ్వ మనోహరన్, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా ట్రై మోటార్‌సైకిళ్లు



- అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్య మంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచితంగా రెట్రోఫిట్టెడ్ త్రీ వీలర్ మోటార్‌సైకిళ్లు అందజే యనున్నట్టు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రోఫిట్టెడ్ త్రీవీలర్ మోటార్ సైకిళ్లు కూటమి ప్రభుత్వం అందజేయనుంది, అర్హులైన వారు ఈ నెల 25 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వాలన్నారు. రెగ్యులర్ గ్రాడ్యుయేషన్, ఆపై ఉన్నత చదువులు చదువు తున్న విద్యార్థులు, కనీసం 10వ తరగతి పాసై స్వయం ఉపాధితో జీవించే వారు, 18 నుంచి 45 ఏళ్లలోపు వయసు ఉండి, 70 శాతం అంగవైకల్యం గల వారు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు అర్హులని మంత్రి తెలిపారు. మరిన్ని వివరాలకు www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ప్రపంచకప్ విజయం స్ఫూర్తిదాయకం

## అద్భుత ఆటతీరుతో చరిత్రను లిఖించారు - మహిళా జట్టుకు మంత్రుల అభినందనలు

అమరావతి(చైతన్యరథం): భారత మహిళల క్రికెట్ చరిత్రలోనే చిరస్మరణీయ ఘట్టం ఆవిష్కృతమైంది. మన మహిళల క్రికెట్‌లో ఎవ్వరికీ సాధ్యం కాని రీతిలో హర్మన్ వన్డే ప్రపంచకప్ గెలిచి కోట్లాది అభిమానులను మంత్రముగ్ధులను చేసింది. ఎన్నో అవమా నాలను తట్టుకుంటూ భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన పురోగతికి నిదర్శనం ఈ అద్భుత విజయం. తొలిసారి ప్రపంచకప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత్ మహిళా క్రికెట్ జట్టుకు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 47 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదింపుతూ తొలిసారి వన్డే ప్రపంచ కప్ ట్రోఫీని ముద్దాడిన తీరును ప్రశంసిస్తున్నారు. భారత మహిళా జట్టుకు రాష్ట్ర మంత్రులు అభినందనలు తెలిపారు. సెమీస్‌లోకి అడుగు పెట్టడమే కష్టంగా మారిన దశలో సెమీస్‌లో 339 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి బలమైన ప్రత్యర్థి ఆసీస్‌నే బోల్తా కొట్టించి.. ఫైనల్‌లోనూ దక్షిణాఫ్రికాను మట్టి కరిపించిన తీరు అద్భుతమని.. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు.

### ప్రతి మహిళకు స్ఫూర్తిదాయకం

మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ క్రికెట్ జట్టు చారిత్రాత్మక విజయం సాధించడం అభినందనీయం. ఈ విజయం భారతీయుల హృదయాల్లో ఎప్పటికీ చిరస్మరణీయం. సమష్టిగా రాణించిన మహిళల క్రికెట్ టీం..కృషికి నిదర్శనం ఈ గెలుపు. దేశంలోని ప్రతి మహిళకు స్ఫూర్తిదాయకం. ఇదే స్ఫూర్తితో మహి ళా క్రీడాకారులు క్రీడల్లో రాణించి అంతర్జాతీయంగా భారత్ సత్తా ను ఎలుగెత్తి చాటాలి.

*- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి*

### చరిత్రలో నిలిచిపోయే విజయమిది

మహిళల ప్రపంచకప్ క్రికెట్ పోటీల్లో దేశం గర్వించేలా విజయాన్ని కైవసం చేసుకున్న భారత క్రికెట్ జట్టుకు హృదయ పూర్వక అభినందనలు. మీ విజయం ఈ ప్రపంచానికే ఆదర్శం. దేశంలోని ప్రతి మహిళలో క్రికెట్ ఆడాలనే కాంక్ష పుట్టిందంటే అతిశయోక్తి కాదు. విశ్వవిజేతలుగా నిలిచి లిఖించిన చరిత్ర చెరిగి పోనిది. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. మహిళా జట్టు ప్రతిభను చూసి యావత్ దేశం సలాం కొడుతోంది.

*- మంత్రి కొలుసు పార్థసారథి*

### ప్రపంచకప్ విజయం అద్భుతం

దశాబ్దాల కల ప్రపంచకప్ గెలిచి మహిళా జట్టు చరిత్ర సృష్టించింది. కోట్లాది మంది అభిమానుల ఆశ నేరవేర్చింది. సొంతగడ్డపై మహిళల క్రికెట్ జట్టు అద్భుతం సృష్టించింది. హర్మన్ సేన సాధించిన ఈ విజయం భవిష్యత్ తరాలకు మరింత స్ఫూర్తినిస్తుందనడంలో సందేహం లేదు. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన దీప్తి శర్మ, అచంచలమైన పోరాట పటిమ చూపి విజయం సాధించి భారతదేశానికి ప్రపంచ కప్ అందించిన ఉమెన్స్ క్రికెట్ టీమ్‌కు అభినందనలు.

*- హోంమంత్రి వంగలపూడి అనిత*

### భారత సత్తా ప్రపంచదేశాలకు చాటిచెప్పారు

మహిళల క్రికెట్ ప్రపంచకప్‌లో టీమిండియా జట్టు చారిత్రక విజయాన్ని సాధించి జగజ్జేతగా నిలవడం అభినందనీయం. యావత్ దేశం గర్వపడేలా మన అమ్మాయిలు అద్భుతమైన ప్రదర్శ నతో విజయం సాధించారు. ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నారు. అలుపెరుగని పట్టుదల, తిరుగులేని పోరాట స్ఫూర్తి ప్రతి భారతీయునికీ స్ఫూర్తిదాయకం. ఈ చారిత్రక విజయం సందర్భంగా జట్టు సభ్యులకు, బీసీసీఐ బోర్డు సభ్యులకు, సహాయక సిబ్బందికి శుభాకాంక్షలు.

*- మంత్రి వాసంశెట్టి సుభాష్*

### ఈ విజయం స్త్రీ శక్తికి ప్రతీక

భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచకప్ విజయం సాధించిన శాప్ చైర్మన్ అభినందనలు. మహిళా ఆటగాళ్ల ధైర్యం, క్రమశిక్షణ, జట్టు భావం దేశానికి గర్వకారణం. యువతికి ప్రేరణగా నిలిచిన భారత మహిళా జట్టు. ఈ విజయం స్త్రీ శక్తికి ప్రతీక, కొత్త చరిత్ర సృష్టి. ప్రతి ప్లేయర్ నిబద్ధత, పట్టుదల, ఆత్మవిశ్వాసం ప్రశంసనీయం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి.

*- శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు*

# చిత్తూరులో ప్రపంచకప్ విజయోత్సవం

### కేక్ కట్ చేసిన మంత్రి మండిపల్లి



చిత్తూరు(చైతన్యరథం): మహిళా క్రికెట్ చరిత్రలో భారత మహిళా జట్టు చరిత్ర సృష్టించిందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. ఆదివారం జరిగిన మహిళల క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్ పోటీలో భారత మహిళా జట్టు విజయం సాధించి ప్రపంచ కప్‌ను సొంతం చేసుకున్న సందర్భాన్ని పురస్క రించుకుని సోమవారం సాయంత్రం చిత్తూరు విజయం డిగ్రీ కళాశాల వద్ద కళాశాల విద్యార్థులతో కలిసి విజయోత్సవం నిర్వ హించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని.. 40 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత మహిళల జట్టు ప్రపంచ కప్ గెలవడం మహిళా లోకానికి ఎంతో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ భారత మహిళా జట్టు చరిత్రను తిరగరాసి ప్రపంచ కప్‌ను గెలిచిందన్నారు. ఈ విజయం ఎంతోమంది మహిళలు, బాలికలు క్రీడల వైపు ఆసక్తి పెంచేలా చేసిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పూతలప ట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్, కళాశాల కరస్పాండెంట్ తేజో మూర్తి, శైలజ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆప్కాబ్ అవినీతి ఆరోపణలపై లెజిస్లేటివ్ హౌస్ కమిటీ భేటీ



అమరావతి, నవంబర్ 3: ఏపీసీవోబీ (ఆప్కాబ్), డీసీసీబీలలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఏర్పాటు చేసిన లెజిస్లేటివ్ హౌస్ కమిటీ సోమవారం అసెంబ్లీ భవనాలలోని కమిటీ హాల్లో సమావేశమైంది. సమావేశానికి కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే ఎన్ అమరనాథ్ రెడ్డి అధ్యక్షత వహించారు. సభ్యులుగా ధూళిపాల నరేంద్రకుమార్, యార్లగడ్డ వెంకటరావు, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్‌రావు తదితర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సమావేశంలో ఏపీసీవోబీ, డీసీసీబీలకు సంబంధించిన ఆరోపణలపై విస్తృతంగా చర్చ జరిగింది. కమిటీ సభ్యులు ఈ అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఆరోపణలకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కమిటీ తదుపరి సమావేశానికి సమర్పించాలని వ్యవసాయ మరియు సహకార శాఖాధికారులను ఆదేశించింది. కమిటీ తదుపరి సమావేశం నవంబర్ మూడవవారంలో జరగనుంది.

# క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు ద.కొరియా సంస్థ ఒప్పందం

### 480 మిలియన్ డాలర్లకు పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్




విజయవాడ (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి మేరకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా దొనకొండలో 25 ఎకరాల విస్తీర్ణంలో 480 మిలియన్ డాలర్ల వ్యయంతో చన్ జాంగ్ ఉన్ చల్లా క్యాన్సర్ సెంటర్‌ను నెలకొల్పనుంది. ఈమేరకు విజయవాడ పార్క్ హయత్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి ఐదు భాగస్వామ్య కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అనంతరం వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం అధ్యక్షుడు పీటర్ చున్ మాట్లాడుతూ.. ఈ తరహా క్యాన్సర్ సెంటర్‌ను చెన్నైలోనూ ప్రారంభించామని, అక్కడ వైద్య సేవలు కొనసాగుతున్నాయని చెప్పారు. దొనకొండలో సెంటర్ నిర్మాణం అనంతరం మెడిసిన్ తయారీ, డయాగ్నిస్టిక్ ఎక్విప్మెంట్ తయారీ, ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఒక ఇనిస్టిట్యూట్ నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం చల్లా గ్రూప్ అధినేత చల్లా ప్రసాద్ మాట్లాడుతూ.. తాను ప్రకాశం జిల్లా వాసినని, తనకు జన్మనిచ్చిన ప్రాంతంలో దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం సహకారంతో చన్ జాంగ్ ఉన్ చల్లా క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఏపీలో పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు చేస్తోన్న నిరంతర కృషి ప్రశంసనీయమన్నారు.

# తుపాను బాధిత మత్స్యకారులకు సాయం పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



శ్రీకాకుళం, (చైతన్యరథం): పోలాకి మండలం, రాజారాంపురం గ్రామంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన మత్స్యకారులకు ఉచిత నిత్యావసర సరుకులు, రేషన్ 374 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత వైసిపి పాలకులు ఐదేళ్ల మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమంపై నిర్లక్ష్యం చేశారన్నారు. మత్స్యకారులకు సబ్సిడీ వలలు, చేపల వేటకు ఇంజన్ బోట్లు, అందించామని గుర్తు చేశారు. గ్రామంలో రహదారి నిర్మాణానికి 43 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదల్లో శ్రేణులకు అండగా టీడీపీ

**కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**

పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త బలగ రామకృష్ణ, కృష్ణవేణి దంపతులు కొద్దిరోజుల క్రితం ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడ్డారని విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం ఎంఎల్ఏ తోయక జగదీశ్వరి సోమవారం రామకృష్ణ స్వగృహానికి వెళ్లి వారి ఇరువురిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు కడ్రక మల్లేశ్వరరావు, రాష్ట్ర ట్రైకార్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కిషోర్, జి.ఎల్.పురం మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్, సుకేష్ చంద్ర, సాయి, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**ఎంపీపీ స్కూల్ ఆధునీకరణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం, (చైతన్యరథం): సమాజంలో అతి కీలకమైన ఆయుధం కేవలం ఒక విద్య మాత్రమేనని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 4వ డివిజన్ రాజేంద్రనగర్‌లో రౌండ్ టేబుల్ ఇండియా వారి సీఎస్ఆర్ నిధులు రూ. 9 లక్షలతో ఎంపీపీ (సంఘం పాక స్కూల్) స్కూల్‌లో ఆధునీకరించిన పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పాఠశాల పరిస్థితిని నక్కా చిట్టిబాబు తన దృష్టికి తీసుకురాగా మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయితే సాంకేతిక కారణాల ఆ పనులు చేసేందుకు వీల్లేనందున తాను రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారాన్ని కోరగా వారు వెంటనే స్పందించి సదరు పాఠశాల శ్లాబ్ లీకేజీలు, మరుగు దొడ్ల అభివృద్ధి తదతర పనులను రూ. 9 లక్షలతో చేపట్టారని అభినందించారు. పాఠశాల అనేది ప్రతి ఒక్కరిది అని అన్నారు. అటువంటి దానికి సమస్య వస్తే ప్రతి ఒక్కరూ స్పందించి సహకారం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నగరంలో మూడు స్కూళ్లను ఉన్నత పాఠశాలలుగా మార్చామని గుర్తు చేశారు. మోరంపూడి స్కూల్లో తరగతి గదులు నిర్మించాలని రౌండ్ టేబుల్ ఇండియా వారిని కోరగా అందుకు వారు అంగీకరించడం సంతోషించదగిన విషయమన్నారు. అలాగే మరిన్ని పాఠశాలల అభివృద్ధికి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గత పాలకులు పేదలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాళ్లను సచివాలయాలుగా మార్చేశారని అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కమ్యూనిటీ హాళ్లను పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఆ కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించనున్నామని తెలిపారు. నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ సమస్యల పట్ల త్వరగా స్పందించి పరిష్కారం దిశగా ఆలోచనలు చేసే వ్యక్తి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అని కొనియాడారు. తన వద్దకు సమస్య అంటూ వచ్చిన ప్రజలకు క్షణాల్లో పరిష్కారం చూపుతున్నారని, తన జీవితంలో ఇటువంటి నాయకుడు, ప్రజా ప్రతినిధిని ఎన్నడూ చూడలేదన్నారు. నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు. అలాగే కార్పొరేటర్‌గా పాఠశాలతో ఉన్న అనుబంధం, పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన రౌండ్ టేబుల్ ఇండియా చైర్మన్ మోహన్, వైస్ చైర్మన్ వరుణ్ జెట్టి, సెక్రటరీ సూర్య, శ్రీనివాస్, ఆది శంకర్, తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశి నవీన్ కుమార్, బొందారు శ్రీనివాస్, జక్కంపూడి అర్జున్, యాళ్ల శ్రీనివాస్, బుడ్డిగ రవి, గూటాల సంజీవ్, గుత్తుల రమేష్, అప్పిరెడ్డి కుమార్, బొట్టా వీరబాబు, శేఖర్, విద్య శాఖ అధికారులు, అధిక సంఖ్యలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కనిగిరి మునిసిపాలిటిలో 6వ వార్డు కౌన్సిలర్ పోతిరెడ్డి రాజారెడ్డి తో పాటు 15 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారందరినీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆహ్వానించారు.

# ప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారం

**ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి**



రంపచోడవరం, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత క్రమాన్ని బట్టి ముందుకు సాగుతామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యలపై దర్బార్ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ సౌజన్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారం చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అనేకమంది పలు సమస్యలపై విన్నవించగా వెంటనే సంబంధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. కాని సమస్య ఉంటే ఎందుకు పరిష్కారం కాదో లబ్ధిదారునికి తెలియ జేస్తూ తనకు సమస్య పురోగతి ఎప్పటికప్పుడు తెలియ జేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకూ ప్రజలతో చాలా సక్రమంగా వ్యవహరిస్తూ పరిష్కారం చేయాలని సూచించారు. అలాగే తమ కార్యాలయాలకు వచ్చేవారికి మర్యాద పూర్వకంగా వ్యవహారం చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా బాధ్యతా యుతంగా సాగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఎలాంటి అపోహలకు ప్రజలు గురికావద్దని హితవు పలికారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుగా స్థానిక నాయకుల దృష్టిలో పెట్టి పరిష్కారం కాకపోతే తన దృష్టిలో పెట్టాలని సూచించారు. అలాగే అనేక మౌళిక సమస్యలపై పలు వినతులు స్వీకరించిన ఆమె త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, రాష్ట్ర నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రంపచోడవరం మండలం పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్,ఎటపాక పీఏసీఎస్ చైర్మన్ మాచినేని రాజేష్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, పెనుబల్లి సాయి బాబు, బాచినేని మల్లేశ్వర రావు, నలజాల మధు, సూర్య నారాయణ, కిలారి ప్రసాద్, సంద్ర రఘు, పాయం దేవి, పూసం రాఘవయ్య, చేకూరి కృష్ణయ్య, గారపాటి శేఖర్, రాజవొమ్మంగి నుండి మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, బారంగి అనుదీప్, చెక్కా పండు, వాసంశెట్టి గంగ, నమ్మి అప్పారావు, జెట్టి మధు, ముర్ల వీరబాబు, ప్రసాద్, చెక్క లోవరాజు, ఎలిశెట్టి భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు స్వర్గీయ ఎన్టీ రామారావు

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి సుభాష్ నివాళులు



రామచంద్రపురం, (చైతన్యరథం): ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావించి పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చంద్ర శ్రీహరి చౌదరి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు తదితర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, గ్రామ పెద్దలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం గొప్ప నేత అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదల పెన్నిధిగా, అందరికీ అన్నగా రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింప చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చుందూరు శ్రీహరి చౌదరిలు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేపడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, వీరబాబు, పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# తుపాను బాధితులకు ఆర్థికసాయం

## పంపిణీ చేసిన ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బరాజు

ముమ్మిడివరం, (చైతన్యరథం): మొంథా తుపాను బాధిత కుటుంబాలకు సహాయంగా ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజుపాల్గొన్నారు. గౌరవ ముమ్మిడివరం మండలంలోని గున్నేపల్లి గ్రామంలో మొంథా తుఫానుతో తీవ్రంగా ప్రభావితమైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో తుఫాను బాధితుల పునరావాసం, సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఆ చర్యల్లో భాగంగా ఈ ఆర్థిక సహాయం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు ప్రజలు, పాల్గొన్నారు.

# భారత్ మహిళలకు తొలి ప్రపంచ కప్

## ఎమ్మెల్యే గోరంట్ల నివాసం వద్ద మహిళా సంఘాల విజయోత్సవాలు



రాజమహేంద్రవరం, (చైతన్యరథం): ఉత్కంఠభరితంగా సాగిన మహిళా క్రికెట్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో భారత్ జట్టు విజయం సాధించి, మొట్టమొదటిసారిగా ప్రపంచ కప్ సాధించడం అభినందనీయమని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి ఆధ్వర్యంలో గోరంట్ల నివాసం దగ్గర సోమవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలోనూ తీసిపోరని ప్రపంచ కప్ సాధించడం ద్వారా నిరూపించారని అన్నారు. చివరి వరకు ఆటను వీక్షించానని, ఉత్కంఠంగా సాగిన ఆటలో మన అమ్మాయిలు సత్తా చాటుతూ ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసారని ఆయన అభినందించారు. ముఖ్యంగా మన రాష్ట్రానికి చెందిన కడప బిడ్డ శ్రీ చరణి అద్భుత ప్రతిభ కనబరిచిందని ఎమ్మెల్యే గోరంట్ల పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడం దేశానికే గర్వ కారణమని, కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, ముత్తబత్తుల విజయ, దండమూడి ప్రమీల, పిల్ల తనూజ, కొయ్యన కుమారి, మండ బిందు, బైరెడ్డి సరోజిని, కుంచే కుమారి, కోటిపల్లి అమ్ములు, అనంతలక్ష్మి, బండి నాగమణి, పత్తి మంగ, బొమ్మిడి శ్రీదేవి, పాలపర్తి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి వత్తిడితోనే మాజీమంత్రి కన్నబాబు అబద్ధాలు

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి వర్మ కౌంటర్



పిఠాపురం, (చైతన్యరథం): మాజీమంత్రి కన్నబాబు రామాయణం భారతం చాలా చక్కగా చెప్పుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రిగా మీరు, సీఎంగా జగన్ రాష్ట్రానికి ఏం వెలగబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. విపత్తుల సమయంలో జగన్ ఎప్పుడైనా పర్యటించాడా అని నిలదీశారు. గాలిలో తిరగడం తప్ప ఏం చేశాడని ప్రశ్నించారు. కష్టం వస్తే చంద్రబాబు కేవలం ఐదు నిమిషాల్లో అక్కడ ఉంటున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో వరికి ఇచ్చే నష్టపరిహారం 20 వేల రూపాయలను మీ ప్రభుత్వంలో 15 వేలు చేసి అన్నదాతలను ఉసురు పోసుకున్నది మీరైతే ఆ 15 వేలను చంద్రబాబు 25 వేలు చేశారన్నారు. బీమాకు ప్రీమియం కట్టామని వైసీపీ గతంలో అబద్ధాలు చెప్పారన్నారు. చంద్రబాబు అసెంబ్లీలో ప్రశ్నిస్తే 590 కోట్లు ఇచ్చారన్నారు. డబ్బులు ఇవ్వకుండానే జీవో ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదు ప్రకృతి విపత్తులు వచ్చాయని, 60 లక్షలఎకరాల్లో పంట నాశనం అయిందని గుర్తు చేశారు. 30 వేల కోట్లు రైతుల నష్టపోతే మీరు ఇచ్చింది కేవలం 2 వేలు కోట్లు మాత్రమేనన్నారు. మొంథా తుఫాన్ ఇన్ పుట్ సబ్సిడీ 25వేలు చంద్రబాబు ఇస్తున్నారన్నారు. మీ ప్రభుత్వంలో 48 లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యం కంటే ప్రస్తుతం 55.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటున్నారన్నారు. మీరు పెట్టిన 1600 కోట్లు ధాన్యం బకాయిలు చంద్రబాబు ఇచ్చారన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ధాన్యం కొన్న ఏడాది తర్వాత డబ్బులు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు 48 గంటల్లో ఇస్తున్నారన్నారు. ఎవరికి చిత్తశుద్ధి ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేంద్రం ఇచ్చిన డబ్బులతో కలిపి రైతు భరోసా 13,500 ఇస్తే ఇప్పుడు చంద్రబాబు 20 వేలు ఇస్తున్నారన్నారు. కౌలు రైతులకు కూడా కార్డులు ఇస్తున్నారన్నారు. మాజీమంత్రి కన్నబాబు మాట్లాడింది కరెక్ట్ కాదన్నారు. ఏలేరు కింద ఉన్న నియోజకవర్గాలు పంట నష్టపోవడానికి జగనే కారణమని విమర్శించారు. ఏలేరు పేజ్ 2 ఆధునీకరణ రద్దు చేసిందీ, 1788 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు బకాయిలు పెట్టిందీ వైసీపీ ప్రభుత్వమేనన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు వాటిని విడుదల చేసి పది లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించారన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో ముందుకు వెళుతుంటే జగన్ వాటిని తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. ఒత్తిడితో కన్నబాబు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. కర్నూలు సూపర్ సిక్స్ సభ హిట్ అయిన సమయంలో సింహాచలంలో గోడ కూలిపోయిందని, ఆ గోడ కట్టింది వైసీపీ కాంట్రాక్టరేనని గుర్తు చేశారు. మొంథా తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా చంద్రబాబు ప్రభుత్వం అప్రమత్తం అయిందన్నారు. ఆ వేళలోనే శ్రీకాకుళం ఆలయంలో ప్రమాదం జరిగిందన్నారు. చంద్రబాబు మంచి పని ప్రజల్లోకి వెళుతుంటే వెంటనే దుర్ఘటనలు ఎందుకు అవుతున్నాయనేది తేలాలన్నారు. ఇటువంటి ఘటనలపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయన్నారు. డీజీపీ ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. డైవర్ట్ చేయడానికి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే దురుద్దేశంతో చేస్తున్నారా? అనే అనుమానం బలపడుతోందన్నారు. విపత్తు వచ్చిన నిమిషంలో సీఎం చంద్రబాబు ఫీల్డ్‌లో దిగారన్నారు. జగన్ ఇప్పటి వరకూ ప్యాలెస్ నుండి ఎందుకు బయటకు రాలేదని నిలదీశారు. కష్టంలో ఉన్నప్పుడు బయటకు వచ్చే వాడే నిజమైన రాజకీయ నాయకుడన్నారు. జగన్ ఇప్పుడు బయటికి వచ్చి ఏం మాట్లాడుతాడు, చంద్రబాబుకు జగన్ అభినందనలు తెలపడం తప్ప అని పేర్కొన్నారు.

# నేతన్నల అభివృద్ధే లక్ష్యం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



అమరావతి, (చైతన్యరథం): నేతన్నలను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను చేనేత ఐక్య కార్యాచరణ సమితి నేతలు సోమవారం కలిసి, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేత రంగానికి టీడీపీ పాలన స్వర్ణయుగం వంటిదన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నేతన్నలకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ విక్రయాలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన నేతన్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. నూలు, ఇతర రసాయనాలు తడిచిపోయిన నేతన్నలకు రూ.5 వేలు చొప్పున్న అందజేస్తున్నామన్నారు. మత్స్యకారుల మాదిరిగా నేతన్నలకు 50 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, పంచదార కేజీ చొప్పున అందజేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో నేతన్నలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వినతిపత్రంల పేర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో చేనేత ఐక్య కార్యాచరణ సమితి పిల్లలమర్రి నాగేశ్వరరావు, పి.బాలకృష్ణ, రామనాథం పూర్ణచంద్రరావు, కె.కోటేశ్వరరావు, జి.బాలాజీ, కె.కుమారి, డి.రామారావు, జి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల వద్ద అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి

## కాకినాడ జిల్లా అధికారులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

అమరావతి, (చైతన్యరథం): పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ శైవ క్షేత్రాలయిన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాలలో ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందించాలి. అక్కడ కూడా రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలి. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తరవాతి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలి. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోంది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి. భక్తుల రద్దీకి తగిన విధంగా ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్ల నిర్వహణ ఉండాలి.భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగు దొడ్ల ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలి. భక్తుల రద్దీకి తగిన విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల దగ్గర మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి" అన్నారు.

# బాలికల ఆశ్రమ బడిలో మౌలిక సదుపాయాలు



పాతపట్నం, (చైతన్యరథం): నియోజకవర్గంలోని మెళియాపుట్టి మండలం పెద్దమడి గ్రామంలోని బాలికల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు రూ.434.87 లక్షల నిధులు వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు, పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,"గిరిజన విద్యార్థినులకు ఉత్తమ విద్యా వాతావరణం, సదుపాయాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మెళియాపుట్టి మండలంలోని పెద్దమడి పాఠశాల ఈ ప్రాంతంలోని బాలికల భవిష్యత్తుకు బలమైన వేదికగా మారాలి." అని పేర్కొన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారు మాట్లాడుతూ,"ప్రతి పల్లెలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధి కోసం కృషి కొనసాగిస్తాం.ప్రభుత్వ నిధులతో పాఠశాలలను ఆధునికీకరించడం విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి దోహదం చేస్తుంది." అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ స్కూలుకు మహర్దశ

పాతపట్నం, (చైతన్యరథం): నియోజకవర్గం మెళియాపుట్టి మండలంలోని మెళియాపుట్టి గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో రూ.360.00 లక్షల వ్యయంతో అదనపు సిబ్బంది నివాస గృహాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు, పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావుముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏకలవ్య పాఠశాలలు గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయం అందించే కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నాయి



అన్నారు. గ్రామీణ విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమాల జోగికి కఠిన శిక్ష పడాల్సిందే



## ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి డిమాండ్

విజయవాడ, (చైతన్యరథం): కల్తీ మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు దెబ్బతిన్నాయని ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేరానికి ప్రధాన బాధ్యత వహించాల్సిన వైసీపీ నేత, అక్రమాల కింగ్ జోగి రమేష్, చేసిన నేరం నుంచి తప్పించుకోవడానికి ఇప్పుడు కులం పేరును అడ్డుపెట్టుకోవడం అత్యంత దిగజారిన చర్య అన్నారు. నాడు అమర్నాథ్ గౌడ్ హత్య జరిగితే "కులాలకు సంబంధం ఏమిటి? మీరు ఎందుకు వచ్చారు?" అని చెప్పిన వ్యక్తి, నేడు కులం కవచం వేసుకుని బయటపడేందుకు ప్రయత్నించడం ప్రజలను మోసగించడం తప్ప మరేదీ కాదన్నారు. తాడేపల్లి పిలుపు, జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసం నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద దాడులు చేసి, ఆత్మగౌరవాన్ని కాలరాసిన జోగి రమేష్‌కు, నేడు ఆత్మగౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కే లేదన్నారు. బడుగు బలహీనుడిని అంటూ కపట నాటకాలు ఆడి బలహీన వర్గాల ప్రజలను వంచించిన భూతం జోగి రమేష్ అని ధ్వజమెత్తారు.

జోగి రమేశ్ అరెస్ట్‌తో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో మద్యం విక్రయాలను ప్రభుత్వ అధీనంలో పెట్టి, డిజిటల్ చెల్లింపులు నిలిపి, కేవలం క్యాష్ లావాదేవీలతో భారీగా అవినీతి జరిగేలా వ్యవస్థను తయారు చేశారు. ఈ వ్యవస్థ నుండి వసూలైన డబ్బు ఎలా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందో ప్రజలకు స్పష్టంగా తెలుస్తున్నారు. ఈ మొత్తం మద్యం వ్యవస్థలో జోగి రమేష్ కీలక పాత్ర పోషించావదన్నారు. నేడు జనార్ధన్ రావుకి జోగి రమేశ్‌కు ఉన్న లింకులు, డొంకలు ఎంటో సిట్ అధికారులు గుర్తించారన్నారు. ఒకసారి నేరం చేయలేదని ప్రజలను నమ్మించేందుకు అమ్మవారిపై ప్రమాణం అంటూ డ్రామాలు ఆడాడన్నారు. నేడు కల్తీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోవడంతో కులం రంగు పులిమి రాష్ట్రంలో అలజడులు సృష్టించి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ప్రజల ప్రాణాలతో ఆడిన ఈ నేరానికి, అతడు తప్పించుకునే ప్రయత్నం చేయకూడదన్నారు. కల్తీ మద్యం ద్వారా నిరపరాధుల ప్రాణాలు తీసిన దారుణానికి పాల్పడిన జోగి రమేశ్ కు కఠిన శిక్ష పడాల్సిందేనని డిమాండ్ చేశారు.కులం కవచం వేసుకుని నేరస్తులను రక్షించుకునే సంస్కృతి రాష్ట్రంలో ఇక మానుకోవాలన్నారు. కల్తీ మద్యం కుంభకోణంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, గత ప్రభుత్వంలోని మద్యం విధానాలపై ఆడిట్ చేసి, బాధ్యుల పేర్లన్నీ ప్రజలకు వెల్లడించాలని సిట్ అధికారులను కోరారు.

# అన్నదాతలే ఆంధ్రప్రదేశ్ బలం

### సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



దొరవారిసత్రం, (చైతన్యరథం): సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి మార్గంలో మరో ముఖ్యమైన ఘట్టాన్ని నమోదు చేసుకుంది. దొరవారిసత్రంలోని నెల్లబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా పాలొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలోని మొత్తం 10 సహకార సంస్థల నియామకాలు విజయవంతంగా పూర్తయ్యాయన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ శ్రీ ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి, డైరెక్టర్లు సంచి విజయ్ కుమార్, మన్నేపల్లి సుబ్రహ్మణ్యంలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడ్డ, ప్రజలతో కలిసి నిస్వార్ధంగా పనిచేసిన వారికే గౌరవ స్థానాలు లభిస్తాయని అన్నారు. కొన్ని సామాజిక సమతుల్యత కారణాల వలన కొందరికి పదవులు ఇవ్వలేకపోయినా, వారికి తగిన గుర్తింపు, గౌరవం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమంపై మాట్లాడుతూ, రైతు బలపడితే రాష్ట్రం బలపడుతుందని, ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద సూళ్లూరుపేట నియోజకవర్గంలోని 26,563 మంది రైతులకు తొలి విడతగా రూ.18.1323 కోట్ల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. మొత్తం మూడు విడతల్లో ప్రతి రైతుకూ రూ.20,000 చొప్పున సాయం అందజేస్తున్నామని వివరించారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సాగు కార్యకలాపాలు విజయవంతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశానికి గర్వకారణమైన రెండు చారిత్రక విజయాలపై హర్షం వ్యక్తం చేశారు. 42 సంవత్సరాల తర్వాత ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ గెలుచుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ విజయం ప్రతి భారత మహిళకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. శ్రీహరికోట నుండి ఇటీవల ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన రాకెట్ ద్వారా సీఎంఎస్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సహకార సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంలో కార్యక్రమం సాఫీగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం సహాయనిధి పంపిణీ

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి వసంతలక్ష్మి

మార్కాపురం, (చైతన్యరథం): ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో జాయిన్ అయి చికిత్స తీసుకొని ఆర్థిక పరిస్థితి బాగాలేక మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసిన నేపథ్యంలో కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి వారికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను కొనకనమిట్ల మండలంలో స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి అందజేశారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. సీఎం సహాయనిధి చెక్కులు పొందిన వారిలో వరికూటి శ్రీనివాసులరెడ్డి (ఇరసలగుండం) 25,000 రూపాయలు, వెలుతుర్ల పెద్ద యోగయ్య (ఇరసలగుండం) 20,000 రూపాయలు, చెన్నబోయిన గురమ్మ (వద్దిమడుగు) 53,000 రూపాయలు, ఏరువ శ్రీను (వద్దిమడుగు) 40,350 రూపాయలు గాయం అంజలి (రేగుమానుపల్లి) 20,464 రూపాయలు, దిరిశల బ్రాహ్మిని (సిద్దవరం) గారికి 50,759 రూపాయలు కుర్ర నరసింహులు (చిన్నారికట్ల) 87,226 రూపాయలు, ఆవులమంద చెన్నమ్మ (పాతపాడు) 42,450 రూపాయలు. యర్రగొల్ల జ్యోతి బ్రహ్మ ఆదిత్య (తువ్వపాడు) 18,000 తదితరులు ఉన్నారు.

# వైసీపీ హయాంలో అన్యాయం టీడీపీ పాలనలో విరగడయ్యింది



తిరుపతి, (చైతన్యరథం): 2021 మార్చి 10వ తేదీన తిరుపతి మున్సిపల్ నగరపాలక ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఒక సవాలుగా నిలిచాయి. ఆ రోజున, ప్రజల హక్కులను రక్షించడానికి జరిగిన ప్రయత్నాలు, అదే సమయంలో కొన్ని అధికార పార్టీ నేతల అక్రమాల కారణంగా సందేహాస్పదమైన పరిస్థితులను ఏర్పడ్డాయి. తిరుపతి శ్రీవారి మెట్టు సమీపంలో జరిగిన ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి బృందం అవలంబించిన విధానం అనేక విమర్శలకు దారి తీసింది. ఎన్నికల రోజు, కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల హక్కులను కాలరాసి బ్యాలెట్ స్లిప్‌లు ప్యాకెట్లుగా పంపిణీ జరిగింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన పోలింగ్ అధికారులు పార్టీ పక్షాన ప్రైవేట్ ఏజెంట్లుగా మారిపోయారు. ఒకే వ్యక్తి మూడు సార్లు ఓటు వేసిన సంఘటనలు కూడా ప్రజల దృష్టికి వచ్చినా, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అయితే, నిజానికి న్యాయం కోసం నిలబడిన వ్యక్తులు కూడా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పార్లమెంట్ అధ్యక్షుడు, ప్రస్తుత ఏపీ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహ యాదవ్, 2వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి శాంతి, ఆమె భర్త జి. రామ యాదవ్, బూత్‌లలో దొంగ ఓట్లను ప్రత్యక్షంగా గుర్తించి, అధికారులకు అప్పగించారు. ఫలితంగా, నిజానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరిగి, అక్రమ ఓట్లు పండించిన వారికి ఎదురుగా కేసులు నమోదయ్యాయి. ఈ ప్రయత్నాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో కీలకంగా నిలిచాయి. అయితే, అధికార పార్టీకి ఇవి నచ్చలేదు. ఫలితంగా, నిజం చెప్పిన నాయకులపై "ఫేక్ కేసులు" వేసి వారిని న్యాయపరంగా వేధింపులు ఎదురయ్యాయి. నాలుగేళ్ల పాటు ఈ తప్పుడు కేసులు కొనసాగినా, 2025 నవంబర్ 3న 4వ తిరుపతి అదనపు సివిల్ జడ్జి ఆ కేసులను పూర్తిగా తొలగించి, నిజానికి న్యాయం అయ్యిందని తీర్పు ఇచ్చారు.

# సాంకేతిక బలంతోగజరాజుల కట్టడి

### అధికారులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

అమరావతి, (చైతన్యరథం): రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పంటపొలాలు ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగులను కట్టడి చేసేందుకు సరికొత్త సాంకేతికత అందుబాటులోకి తెచ్చినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. కృత్రిమ మేధ ఆధారంగా, సౌరశక్తి సాయంతో ఈ వ్యవస్థ పని చేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించి, వాటిని భయపెట్టి పంపించి వేస్తుందన్నారు. సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను చిత్తూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రారంభించినట్లు పవన్ వెల్లడించారు.అటవీ ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి 4 కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకువచ్చారు. గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు అడ్డుకుని అడవిలోకి మళ్లించాయి. దీనికి తోడు ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ సాంకేతికతతో పనిచేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఏనుగులను గుర్తించిన వెంటనే తుపాకీ కాల్చిన శబ్దాలతో వాటిని భయపడేలా చేసి అక్కడి నుంచి పంపించి వేస్తాయి. అలాగే, ఆటవీ శాఖ అధికారులకు సంకేతాలు పంపిస్తాయి. తద్వారా మనుషులతో పాటు వన్యప్రాణులకు ఈ రక్షణ వ్యవస్థ ఉపయోగపడుతుందని పవన్ తెలిపారు. ఈ సాంకేతికత వ్యవస్థ.. ఏర్పాటు చేసిన ప్రాంతంలో 60 మీటర్ల పరిధిలో 120 డిగ్రీల కోణంలో నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. ఏనుగుల నియంత్రణలో కుంకీల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలు అందరికీ ఆదర్శనీయంగా ఉన్నాయని పవన్ కళ్యాణ్ చెప్పారు.

# నెల్లూరులో మహా కార్తీకదీపోత్సవానికి కదలిరండి

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపు



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గణేష్ ఘాట్ వద్ద ఈ నెల ఐదవ తేదీన కార్తీక పౌర్ణమికి చేసిన మహాకార్తీక దీపోత్సవ ఏర్పాట్లను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ సింహపురి కార్తీకదీపోత్సవ సమితి సభ్యులు పరిశీలించారు. సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో మహా దీపోత్సవ కార్యక్రమం కార్తీక దీపోత్సవ సమితి ఏర్పాట్లకు స్థానిక శాసనసభ్యుడిగా తనసంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. 5వ తేదీన సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ మహాకార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలకు మహిళలతో శోభాయాత్ర జరుగుతుందన్నారు. 5వ తేదీ సాయంత్రం 6 గంటలకు హరిద్వార్ నుంచి వచ్చిన పురోహితులతో గంగాహారతి సమర్పణ జరుగుతుందన్నారు. ఓ స్థానిక శాసనసభ్యుడిగా అన్ని రాజకీయ పార్టీలు, భక్త సేవాసమితులు అందరు ముందుకు వచ్చి, సింహపురి కార్తీక దీపోత్సవ సమితి నిర్వహిస్తున్న ఈ దీపోత్సవ సంఘీభావంగా నిలబడాలని కోరుకుంటున్నానని పిలుపునిచ్చారు. 5వ తేదీ సాయంత్రం 5 గంటలకు అందరూ కుటుంబ సభ్యులతో విచ్చేసి, గణేష్ ఘాట్ లో జరిగే మహాకార్తీక దీపోత్సవంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయ లక్ష్మి, సింహపురి కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షురాలు వెన్నెల, ప్రధానకార్యదర్శి మల్లిక, ఉపాధ్యక్షురాలు జయప్రదమ్మ, కార్యనిర్వహక అధ్యక్షుడు కోడూరు జయరాం, మోహనరావు, రఘునాథ రాజు, జనార్దన్ రాజు, మండ్ల ఈశ్వరయ్య, విజయ్ కుమార్, పాలయ్య, క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, డివిజన్ అధ్యక్షుడు ఉచ్చూరు సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్‌లో రాణించిన కడప చరణి



జమ్మలమడుగు, (చైతన్యరథం): ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్‌లో కడప జిల్లా నుంచి చరణి ప్రతిభ దేశానికి కడప జిల్లాకు గర్వకారణమని జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. ప్రపంచ కప్ గెలిచిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా ఎర్రమల్లె గ్రామానికి చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీ చరణి భారత మహిళల క్రికెట్ జట్టులో మెరిసిందని మెచ్చుకున్నారు. మహిళా వరల్డ్ కప్ 2025లో భారత్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. పేదరికం, కుటుంబ అడ్డంకులు, కష్టాలన్నింటినీ ఎదుర్కొంటూ మారుమూల గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన చరణి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచ కప్‌లో ఆడిన మొట్టమొదటి మహిళా క్రికెటర్‌గా నిలిచిందన్నారు. ఫాస్ట్ బౌలింగ్‌తో మొదలైన ఆమె ప్రయాణం స్పిన్ బౌలింగ్‌తో సక్సెస్ అయ్యిందని వివరించారు. కుటుంబ అప్పులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, తల్లిదండ్రుల సహకారం ప్రోత్సాహంతో తన కల నెరవేర్చుకున్న చరణి, దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు.

# క్రికెటర్ శ్రీచరణి ప్రతిభ రాయలసీమకు గర్వకారణం

## కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి అభినందనలు




కడప, (చైతన్యరథం): ప్రపంచ్ కప్ పోటీల్లో భారత మహిళా జట్టు సాధించిన చారిత్రాత్మక విజయం దేశం మొత్తానికి గర్వకారణమని కడప ఎమ్మెల్యే రెడ్డివారి మాధవీరెడ్డి పేర్కొన్నారు. కడపలో ఆమె మీడియాతో మాట్లాడుతూ భారత క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభతో ప్రపంచానికి మహిళా శక్తిని నిరూపించారన్నారు. వారికి హృదయపూర్వక శభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంలో కడప జిల్లా తెలుగమ్మాయి శ్రీచరణి భారత జట్టులో భాగమై మెరుపు ప్రదర్శనతో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిందన్నారు. జిల్లా నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగి భారత్ గెలుపులో భాగమై నిలిచినందుకు గర్వకాణమన్నారు. మహిళలు అన్ని రంగాలల్లో ముందుకు రావడానికి ప్రోత్సాహం మద్దతు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం అనితర సాధ్యమన్నారు. కడపలో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులు ముందుకు వస్తే అవసరమైన సహకారం, మార్గదర్శకత, అవకాశాలు అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు జిలానీ భాష, పాలకొండ దేవస్థానం చైర్మన్ రెడ్డయ్య యాదవ్ పాల్గొన్నారు.

# వ్యవసాయం మార్కెట్‌పై నిత్యం నిఘా ఉండాలి

## వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష



అనంతపురం, (చైతన్యరథం): వ్యవసాయ మార్కెట్ యార్డు పై ప్రత్యేకమైన నిఘా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులతో జరిగిన సమావేశంలో పలు అంశాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. పశువుల సంత, చీనీ మార్కెట్ తో పాటు ఇతర వాటిలో రికార్డులు సరిగా ఉండాలన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది ఉండకూడదని.. అలాగే అదనంగా వసూళ్లు చేయడం వంటివి ఉండకూడదన్నారు. ఏ రోజైనా సరే తానే ప్రత్యక్షంగా వచ్చి రికార్డులు, అక్కడి పరిస్థితులు చూస్తానన్నారు. ఎక్కడా తేడా ఉన్నా.. సంబంధిత సిబ్బంది, అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. రైతులకు మార్కెట్ యార్డులో మౌళిక వసతులు కల్పించాలన్నారు. బీసీ సంక్షేమశాఖ వసతిగృహాల వార్డెన్లతో జరిగిన సమీక్షలో.. హాస్టల్స్ లో ఎంత మంది పిల్లలున్నారు... వారికి అక్కడ అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందాలన్నారు. అమ్మాయిల వసతి గృహాల వద్ద భద్రత ఉండాలని.. వార్డెన్ల నిఘా ఉండాలన్నారు. అనుమతి లేకుండా బయట వ్యక్తులు లోనికి రాకూడదన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్ తో జరిగిన సమావేశంలో ఆసుపత్రుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. పాతూరు సీడీ ఆసుపత్రితో పాటు ప్రభుత్వాసుపత్రిలలో పెండింగ్ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. పనులు వేగంగా జరగాలని, నాణ్యతతో ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు.





# భారీగా బాబా జయంతోత్సవాల ఏర్పాట్లు

## అధికారులతో కలిసి పరిశీలించిన మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నుంచి వై జంక్షన్, బైపాస్ రోడ్డు, వెస్ట్ గేట్ వరకు, కమ్మవారిపల్లి రోడ్డు పనులు, విద్యుత్ లైన్లు, వీధిలైట్లు, చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, పుడా చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి పనులను, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ నరసింహ మూర్తి పరిశీలించారు.

### కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష

పుట్టపర్తి కలెక్టరేట్‌లో సత్యసాయిబాబా వారి 100వ జయంతి ఉత్సవాలపై కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు.



# నెల్లూరు జైలుకు జోగి సోదరులు

అమరావతి: నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్ విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించారు. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తూర్పు ఎక్సైజ్శాఖ కార్యాలయంలో జోగి రమేశ్ను సుమారు 12 గంటలపాటు సిట్ అధికారులు విచారించారు. ఆయనతోపాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా, కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. న్యాయమూర్తి తెల్లవారుజామున 5 గంటలకు రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో తొలుత వారిని విజయవాడ జైలుకు తరలించారు. తాజాగా అక్కడి నుంచి నెల్లూరు జైలుకు తీసుకెళ్లారు. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏపీ ఎక్సైజ్శాఖ పిటిషన్ దాఖలు చేసింది. జోగి రమేశ్ తోపాటు ఆయన సోదరుడు రామును 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో అద్దేపల్లి సోదరులను ఎక్సైజ్ శాఖ రెండోసారి కస్టడీకి కోరింది. ఈ పిటిషన్పై విచారణ ఈ నెల 6కి వాయిదా పడింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్ విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్ను అరెస్టు చేసిన సిట్ అధికారులు.. తూర్పు ఎక్సైజ్శాఖ కార్యాలయంలో సుమారు 12 గంటలపాటు విచారించారు. ఆయనతోపాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా, కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి.



## బుద్ధుడి అవశేషాల ప్రదర్శన

ఉత్తరప్రదేశ్ కాశీలో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. స్థానికంగా దేవ్ దీపావళిని అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ తరుణంలోనే సారనాథ్‌లోని మూలగంధ కుటీ విహారలో గౌతమ బుద్ధుని పవిత్ర అవశేషాలను ప్రజాసందర్శనార్థం అందుబాటులో ఉంచారు. ఏటా కేవలం మూడురోజులు మాత్రమే వాటిని చూడొచ్చు. ఈసారి నవంబరు 3 నుంచి 5వ తేదీ వరకు అవకాశం కల్పించారు. 1931లో కార్తీక పౌర్ణమి రోజునే సారనాథ్‌లో కొత్త బౌద్ధారామాన్ని స్థాపించి, బుద్ధుని పవిత్ర అవశేషాలతో కూడిన కలశాన్ని ప్రతిష్ఠించిన అనాగరిక ధర్మపాలుని జ్ఞాపకార్థంగా వీటిని ప్రదర్శిస్తారు. భారతీయులే కాకుండా నేపాల్, మయన్మార్, థాయ్లాండ్, జపాన్, శ్రీలంక తదితర దేశాల నుంచి వేలాది మంది భక్తులు బుద్ధుని పవిత్ర అవశేషాలను చూసేందుకు ఏటా ఇక్కడికి వస్తుంటారని ప్రధాన బౌద్ధ భిక్షువు శీల వంశ్ తెలిపారు.

## విజయ్ కార్యాలయానికి సీబీఐ

చెన్నై: తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రి కళంగం చీఫ్ విజయ్ ఇటీవల నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాటకు సంబంధించి సీబీఐ అధికారులు సోమవారంనాడు టీవీకే పార్టీ కార్యాలయానికి వెళ్లారు. ఘటనకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. ఈ విషయాన్ని టీవీకే జాయింట్ జనరల్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ ధ్రువీకరించారు. కనూర్ తొక్కిసలాటకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ వంటి వివరాలను అడిగినట్టు తెలిపారు. 'అధికారులు వివరాల కోసం వచ్చారు, ఇంటరాగేషన్ కోసం కాదు. వ్యక్తిగతంగా సమన్లు జారీ చేసి వివరాలు ఇవ్వాలని కోరారు. మా ప్రతినిధుల ద్వారా మూడు నాలుగురోజుల్లో ఆ వివరాలు అందజేసేందుకు మేము అంగీకరించామని చెప్పారు. దర్యాప్తు కోసం తొలుత ఏర్పాటు చేసిన 'సిట్'కు ఇప్పటికే తాము సంబంధిత వివరాలను అందించినట్టు ఆయన తెలిపారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించి ఎప్పుడు సాక్ష్యం ఇమ్మని అడిగినా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు కుమార్ తెలిపారు.

## మళ్లీ అధికారంలోకి వస్తున్నాం: లాలూ

పాట్నా: బీహార్‌లో 'మహాగఠ్‌బంధన్' అధికారంలోకి రాబోతోందని రాష్ట్రీయ జనతాదళ్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. తన కుమారుడు తేజస్వి యాదవ్ త్వరలో ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటారనే పూర్తి నమ్మకం తనకు ఉందని చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా కొద్దికాలంగా నేరుగా ఎన్నికల ప్రచారానికి లాలూ దూరంగా ఉంటున్నారు. అయితే 'మహాగఠ్‌బంధన్'కు స్ట్రాటజిస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో లాలూ మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు చాలా స్పష్టంగా ఉండబోతోందని, నవంబర్ 14న ప్రభుత్వం మారబోతోందని చెప్పారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, తేజస్వి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి అయిన తేజస్వి యాదవ్ వైశాలి జిల్లా రఘోపూర్ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ కోసం తలపడుతున్నారు. ఆయనపై బీజేపీ నేత సతీష్‌కుమార్, జన్‌సురాజ్ నేత చంచల్‌కుమార్ పోటీ పడుతున్నారు.

## మరో 4 కొత్త వందే భారత్ రైళ్లు

ప్రయాణికులకు రైల్వే శాఖ ఓ సూపర్ గుడ్ న్యూస్ చెప్పింది. మరో నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల నిర్వహణకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది కొత్తగా రానున్న 4 రైళ్లతో కలిపి దేశంలో మొత్తం వందే భారత్ రైళ్ల సంఖ్య 164కి చేరుతుంది. మొదటిది బెంగళూరు-ఎర్నాకులం, రెండోవది ఫిరోజ్‌పూర్ కాంట్-ఢిల్లీ, మూడోవది వారణాసి-ఖజురహో, లక్నో-సహరన్‌పూర్ మధ్య పరుగులు పెట్టనున్నాయి. బెంగళూరు-ఎర్నాకులం మధ్య నడిచే వందే భారత్ రైలు కర్ణాటక- కేరళ మధ్య ప్రయాణాన్ని వేగవంతం, సులభతరం చేస్తుంది. అలానే ఫిరోజ్‌పూర్ కాంట్-ఢిల్లీ మధ్య నడిచే ట్రైన్ పంజాబ్‌ను దేశ రాజధాని ఢిల్లీతో కలుపుతుంది. వారణాసి-ఖజురహో వందే భారత్ రైలు ఉత్తరప్రదేశ్- మధ్యప్రదేశ్ మధ్య పర్యాటక, వ్యాపార ప్రయాణాన్ని పెంచుతుంది. లక్నో-సహరన్‌పూర్ మధ్య పరుగులు పెట్టే వందే భారత్.. ఉత్తరప్రదేశ్‌లోని వాయువ్య దిశగా కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది.

# రూ.3 వేల కోట్లు కొల్లగొట్టారు..
# డిజిటల్ అరెస్టు మోసాలపై కఠినచర్యలు

◆ **తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు**

ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఇటీవలి కాలంలో పెచ్చుమీరుతున్న 'డిజిటల్ అరెస్టు' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొంది. డిజిటల్ అరెస్టు స్కామ్‌లపై కొద్దిరోజులుగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. "ఒక్క మనదేశంలోనే ఈ అరెస్టు బాధితుల నుంచి రూ.3 వేల కోట్లు కొల్లగొట్టడం దిగ్భ్రాంతికరం. ఇప్పుడు వీటిని మనం తీవ్రంగా తీసుకోకపోతే.. ఈ నేరగాళ్లు పెచ్చుమీరి పోతారు. వీటికి అడ్డుకట్టవేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని నిశ్చయించుకున్నాం" అని సుప్రీంకోర్టు పేర్కొంది. "డిజిటల్ అరెస్ట్ సమస్య పెద్దసవాల్‌గా ఉంది. ఇతర దేశాల్లో ఎలాంటి పరిస్థితి ఉందో తెలియదు. సాంకేతిక, ఆర్థిక విభాగాలు ఎలా పనిచేస్తున్నాయో తెలియదు. ఆ విభాగాలు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది" అని హెచ్చరించింది. ఇలాంటి కేసుల్లో బాధితులు ఎక్కువగా వయోధికులే ఉండటం అత్యంత దయనీయమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి వెల్లడించారు. అలాగే ఈ కేసుల్లో ఫిర్యాదులపై దర్యాప్తు



చేసేందుకు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యూనిట్ ఉందని తెలిపిన మెహతా.. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు వివరాలు దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. ఈ మోసాలు దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని యోచిస్తున్నట్లు గత విచారణలో సుప్రీంకోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విభిన్న రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఎస్ఐఆర్‌ను కలిపి విస్తృతస్థాయిలో దర్యాప్తు జరిపే సాంకేతిక, సిబ్బందిపరమైన వనరులు సీబీఐకి ఉన్నాయా? అని కూడా ఆరా తీసింది. ఇందుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానం ఇస్తూ ఇప్పటికే సీబీఐ ఇలాంటి మోసాలపై దర్యాప్తు చేస్తోందని చెప్పారు. కేంద్రహోంశాఖ పరిధిలోని సైబర్ క్రైమ్ డివిజన్ నుంచి ఇందుకు అవసరమైన సాంకేతిక సాయం అందుతున్నట్లు వివరించారు.

# తల్లి వర్ధంతి..290 మందికి రుణ విముక్తి

◆ **రూ.90 లక్షలు బ్యాంకులో డిపాజిట్** ◆ **సూరత్ వ్యాపారవేత్త గొప్ప మనసు** ◆ **అమ్మే తనకు స్ఫూర్తి అని వెల్లడి**




తల్లి వర్ధంతి రోజున అన్నదానాలు, వస్త్ర దానాలు నిర్వహిస్తుంటారు. పేదరికంలో ఉండే వారికి ఎంతోకొంత ఆర్థిక సాయం చేయడమూ చూస్తుంటాం. కానీ సూరత్‌కు చెందిన వ్యాపారవేత్త బాబూ భాయ్ జిరావాలా కొత్త ఆలోచన చేశారు. తాను చేయబోయే సాయం జీవితాంతం గుర్తుండిపోవాలనుకున్నారు. అలా 290 మంది రైతులను రుణ విముక్తులను చేశారు. 30 ఏళ్ల సమస్యను చిటికెలో తీర్చేశారు. గుజరాత్ ఆమ్రేలిలోని జీరా గ్రామానికి చెందిన 290 మంది రైతులది విచిత్ర పరిస్థితి. స్థానిక జీరా సేవా సహకార మండలిలో వారి పేరు మీద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రుణాలు తీసుకున్నారు. సొసైటీ సభ్యులే దీనికి పాల్పడ్డారనేది బహిరంగ రహస్యం. కానీ, దీన్ని రుజువు చేయలేని పరిస్థితి. 1995 నుంచి ఈ సమస్య వెంటాడుతోంది. భూమి పత్రాలు సహకార సంఘంలో ఉండిపోవడంతో ప్రభుత్వం నుంచి రుణాలు గానీ, సాయం గానీ పొందలేని పరిస్థితి. అన్నదమ్ముల మధ్య ఆస్తి పంపకాలూ నిలిచి పోయాయి. ఇదే విషయంలో అధికారులకు మొరపెట్టుకున్నా.. దీని మీద విచా రణ నడిచినా ప్రయోజనం శూన్యం. ఈ విషయం పారిశ్రామిక వేత్తలైన బాబూ భాయ్ జిరావాల్, ఆయన సోదరుడు ఘనశ్యామ్. భాయ్ దృష్టికొచ్చింది. తల్లి వర్ధంతి రోజున రైతులను రుణ విముక్తులను చేయాలని నిర్ణయించుకున్నారు. మొత్తం రూ.90 లక్షల రుణాన్ని ఏకమొత్తంగా బ్యాంకులో డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను రైతులకు అందించారు.

ఏళ్లుగా పోరాడుతున్న తమ చేతికి భూమిపత్రాలు రావడంతో రైతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కొందరు రైతులు ఆనందంతో కన్నీటి పర్యంతమయ్యారు. మరికొందరు చల్లగా ఉండాలంటూ దీవించి వెళ్లారు. ఇంతటి సాయం చేసినా ఎక్కడా తల్లి పేరును ఎక్కడా ముద్రించకపోవడం గమనార్హం. ఇలా సాయం చేయడంలో తమ తల్లే తనకు స్ఫూర్తి అని బాబూ బాయ్ చెప్పుకొచ్చారు. రైతుల ఆశీస్సులు తమ కుటుంబానికి ఉంటే చాలని అభిప్రాయపడ్డారు.

# బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో కీలక విషయాలు

ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేర వేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. అలాగే తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004లో దుబాయ్ నుంచి బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లనూ వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్ఐతో లింకు ఉండొచ్చనీ పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.





# పాక్.. అణు పరీక్షలు!

**బాంబు పేల్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ - చాలా దేశాలు సైలెంట్‌గా పనికానిస్తున్నారని వ్యాఖ్య**



మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వా యుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచా నికి కొత్త సవాల్ విసిరారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొ న్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్‌వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటిగురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటిజోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం" అని ట్రంప్ వెల్లడించారు. "రష్యా, చైనావద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా" అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్టు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నా రన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు.

దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్' సోషల్‌లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. "అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించు కున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమానస్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశాను" అని ట్రంప్ తెలిపారు.

## 'డూమ్స్ డే' క్షిపణితో

# రష్యా అణు జలాంతర్గామి



అణుశక్తితో నడిచే పొసైడన్ అణు డ్రోన్‌తో కూడిన కొత్త అణు జలాంతర్గామిని రష్యా ప్రారంభించింది. 'డూమ్స్ క్షిపణి'గా కూడా ముద్రపడిన ఈ డ్రోన్.. సాగరంలో సుదూర ప్రాంతాలు చేరి, తీవ్ర వినాశనం సృష్టించగలదు. ఖబరోవ్స్ అనే ఈ అణు జలాంతర్గామిని రష్యా రక్షణ మంత్రి ఆండ్రేయ్ బెలోవ్సోవ్ ప్రారంభించా రు. సెమ్మాష్ నౌకానిర్మాణ కేంద్రం ఇందుకు వేదికైంది. నీటి అడుగున సంచరించే ఆయు ధాలు, రోబోటిక్ వ్యవస్థలను ఈ సబ్‌మెరైన్ మోసుకెళ్లగలదని బెలోవ్‌సోవ్ ఈ సందర్భంగా తెలిపారు. సముద్ర సరిహద్దులు రక్షణతోపాటు ప్రపంచంలోని వివిధ మహాసాగరాల్లో తమ రష్యా ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఇది సాయపడుతుందని వివరించారు. ఇందులో అణు ఇంధనంతో నడిచే సముద్ర డ్రోన్ 'పొసైడన్' కూడా ఉంటుందని స్థానిక పత్రికలు పేర్కొన్నా యి. దాన్ని గతవారం రష్యా పరీక్షించిందని తెలిపాయి. ఆధునిక టోర్పిడోలు, జలాంతర్గా ముల కన్నా వేగంగా ఇది పయనించగలదని వివరించాయి. అలాగే సాగరంలో చాలా లోతులోకి, ఖండాంతరస్థాయి దూరాలు వెళ్లగలదని తెలిపాయి. పొసైడన్‌ను జలాంతర్గామి నుంచి ప్రయోగిస్తారని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గతవారం ప్రకటించారు. సబ్‌మెరైన్‌లోని అణు రియాక్టర్ కన్నా 100 రెట్లు చిన్నగా ఉండే రియాక్టర్‌తో ఇది పనిచేస్తుందన్నారు. దీన్ని డూమ్స్ డే క్షిపణిగా రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ దిమిత్రీ మెద్వదేవ్ అభివర్ణించారు.

# అది.. చిల్లర దొంగల పనే

**లౌవ్రే మ్యూజియంలో చోరీ ఘటన - రూ.895 కోట్ల విలువచేసే ఆభరణాలు చోరీ**



ఫ్రాన్స్‌లో ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియంలో భారీ చోరీ ఘటన యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేయడం తెలిసిందే. పారిస్‌లోని అత్యంత భద్రత కలిగిన మ్యూజియంలోకి చొరబడిన దుండగులు కేవలం నిమిషాల వ్యవధిలో రూ.895 కోట్ల విలువైన ఆభరణాలు దొంగలించిన సంగతి సంచలనమే అయ్యింది. ఈ కేసుకు సంబంధించి తాజాగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇది చిల్లర దొంగల పనేనని పారిస్ ప్రాసిక్యూటర్ వెల్లడించారు. "ఈ దోపిడీ కరుడుగట్టిన ముఠాకు చెందిన ప్రొఫెషనల్స్ చేయలేదు. ఇదంతా చిల్లర నేరాలు చేసే క్రిమినల్స్ పనే. ఈ కేసులో ఇప్పటికే నలుగురు అనుమానితుల్లో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి ప్రొఫైళ్లను పరిశీలిస్తే.. వ్యవస్థీకృత ముఠాకు చెందిన గ్యాంగ్‌స్టర్లుగా అనిపించట్లేదు. శివారు ప్రాంతాల్లో చిన్న చిన్న నేరాలు చేసినట్లు వారిపై అభియోగాలున్నాయి. వీరంతా స్థానికులే" అని పారిస్ ప్రాసిక్యూటర్ లారే బెకువా వెల్లడించారు. అరెస్టయిన వారిలో ఓ అమ్మాయి కూడా ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో అనుమానితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్టు ఫ్రాన్స్ హోంమంత్రి లారెన్ నిజ్ తెలిపారు. దోపిడీకి ప్రధాన సూత్రధారి ఆ అనుమానితుడే అయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. చోరీ అనంతరం దుండగులు ఓ వజ్రాల కిరీటాన్ని పడేసుకుని వెళ్లిపోయారు. దొంగతనానికి ఉపయోగించిన కొన్ని పరికరాలు, గ్లౌజులను కూడా వదిలేసి పరారయ్యారు. ఇవన్నీ చూస్తుంటే ఇది వ్యవస్థీకృత ముఠా చేసిన పనిగా అనిపించట్లేదని అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ దోపిడీలో తమ హస్తం ఉందని అరెస్టయిన వారిలో ఇద్దరు అనుమానితులు అంగీకరించినట్టు సమాచారం.

అక్టోబరు 19న పారిస్లోని లౌవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియంలో ఓవైపు నిర్మాణం జరుగుతుండగా.. అక్కడి నుంచి దుండగులు లోపలికి చొరబడ్డారు. అనంతరం సరకు రవాణా చేసే ఎలివేటర్లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారు. నెపోలియన్ కాలంనాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులోని తొమ్మిది వస్తువులను దొంగలించారు. వీరు వెళ్తుండగా.. అందులోని ఓ ఆభరణం మ్యూజియం బయట పడిపోయింది. మిగతా ఆభరణాల విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ.895 కోట్లు) ఉంటుందని అధికారులు అంచనా వేశారు. తొలుత ఈ చోరీని కరుడు గట్టిన దొంగల ముఠా పింక్ పాంథర్స్ గ్యాంగ్ చేసినట్టు అనుమానాలు వ్యక్తమైనా.. అందుకు సంబంధించిన ఆధారాలేవీ లభించలేదు.

## నిన్న ఫ్రెండ్‌షిప్..

# నేడు వార్నింగ్

**తైవాన్‌పై సైనిక చర్యకు చైనా సాహసించదు**
**వెళ్తే.. తరువాతి పరిణామాలు వాళ్లకు తెలుసన్న ట్రంప్**



అమెరికా-చైనా ఇటీవల తమ ట్రేడ్ వార్‌కు కాస్త బ్రేక్‌నిచ్చాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొద్దిమేర సద్దుమణిగాయని అనుకుంటున్నలోపే.. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు వార్నింగ్ ఇచ్చారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలుంటాయో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తోపాటు ఆ దేశ ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. ఇటీవల ఆసియా పర్యటన గురించి మాట్లాడారు. తైవాన్‌పై చైనా మిలిటరీ చర్య తీసుకుంటే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ట్రంప్‌నకు ప్రశ్న ఎదురైంది. "ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల దక్షిణ కొరియా వేదికగా డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన భేటీ యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. దాదాపు రెండు గంటలపాటు అంతర్గతంగా సమావేశమైన వారు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనానుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. డ్రాగన్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్టు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇలా సానుకూల ప్రకటనలు చేసిన ఆయన ఇప్పుడు వార్నింగులు ఇవ్వడం గమనార్హం.

# అఫ్గాన్‌లో భారీ భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై 6.3 తీవ్రత నమోదు**



అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర అఫ్గాన్ నగరం మజార్-ఎ షరీఫ్ సమీపంలో రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.3గా నమోదైంది. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. 150మందికిపైగా గాయపడ్డారని స్థానిక అధికారులు పేర్కొన్నారు. అనేకమంది శిథిలాల్లో చిక్కుకున్నారన్నారు.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఘోర విపత్తు కారణంగా మజార్-ఎ షరీఫ్ సహా ఇతర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్టు సమాచారం. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్టు పేర్కొన్నారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# షెఫాలీ బౌలింగ్‌ను అస్సలు ఊహించలేదు





### హర్మన్‌ప్రీత్ నిర్ణయమే మా కొంప ముంచింది: లారా వోల్వార్ట్

మహిళల క్రికెట్ ఒకప్పటిలా లేదు. వన్డే క్రికెట్‌లో 300 పరుగుల లక్ష్యాన్ని కూడా ఛేదించగల సత్తా ప్లేయర్లలో ఉంది. అది రెండో సెమీస్‌లో ఆసీస్‌పై టీమిండియా ప్రదర్శనే ఉదాహరణ. ఫైనల్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 299 పరుగులు లక్ష్యాన్ని సౌతాఫ్రికాకు నిర్దేశించింది. అప్పటికే ఫామ్ లో ఉన్న సఫారీ సేనకు ఇది పెద్ద కష్టమేమీ కాదనే భావించారంతా. కానీ.. టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తీసుకున్న ఓ నిర్ణయమే తమ కొంప ముంచిందని సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వెల్లడించింది. 'మేము టీమిండియా బౌలింగ్‌ను అంచనా వేయడంలో విఫలమయ్యాం. షెఫాలీ బౌలింగ్ ఇలా ఉంటుందని మేం అస్సలు ఊహించలేదు. మాకు అదే సర్‌ప్రైజింగ్ అనిపించింది. చాలా నెమ్మదిగా బంతులు సంధిస్తూ ఏకంగా రెండు వికెట్లు తీసుకుంది. వరల్డ్ కప్ ఫైనల్ లాంటి మ్యాచుల్లో పార్ట్ టైం బౌలర్లకు వికెట్లు ఇవ్వడం సరికాదు. కీలక వికెట్లను తీయడంతో మేం తీవ్ర నిరుత్సాహానికి గురయ్యాం. ఆమెకు మరిన్ని వికెట్లు ఇవ్వకూడదనే ఉద్దేశంతో చాలా పొరపాట్లు చేశాం. షెఫాలీ చాలా అద్భుతంగా బౌలింగ్ చేసింది. మేం ఆమె బౌలింగ్ కోసం అస్సలు సన్నద్ధం కాలేదు. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం మమ్మల్ని షాక్‌తో పాటు ఆశ్చ ర్యానికి గురి చేసింది' అని లారా వెల్లడించింది.

**క్రెడిట్ అంతా షెఫాలీకే: హర్మన్‌ప్రీత్ కౌర్**

'లారా, సూనె క్రీజులో ఉన్నప్పుడు మ్యాచ్ దక్షిణాఫ్రికా వైపే ఉన్నట్లు అనిపించింది. అప్పుడు షెఫాలీని చూశా. అప్పటికే బ్యాటింగ్‌లో అదరగొట్టింది. తప్పకుండా ఫైనల్ మ్యాచ్ మనమే గెలవాలనే పట్టుదలతో ఉన్నా. షెఫాలీకి కనీసం ఒక్క ఓవర్ అయినా ఇవ్వాలని నా మనసు చెబుతూనే ఉంది. అదే మాకు టర్నింగ్ పాయింట్ అయింది. కనీసం రెండు లేదా మూడు ఓవర్లు ఇస్తానని ముందే చెప్పా. షెఫాలీ మాత్రం అవకాశం ఇస్తే పది ఓవర్లు వేస్తానని చెప్పింది. చాలా సానుకూలంగా స్పందించిన ఆమెకే ఈ క్రెడిట్ దక్కుతుంది. జట్టు కోసం ముందుకొచ్చిన షెఫాలీకి సెల్యూట్' అని కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తెలిపింది.

## గురుభక్తి చాటుకున్న హర్మన్

భారత మహిళా జట్టు విశ్వవిజేతగా నిలిచింది. చిరకాల స్వప్నాన్ని పోరాడి మరీ నెరవేర్చుకుంది. ఆనంద భాష్పాలు ఓ వైపు.. 47 ఏళ్ల నిరీక్షణకు తెర దిగిన మధురమైన క్షణం మరో వైపు.. కన్నీళ్లతో ప్లేయర్ల కడుపు నిండింది. ఇంత మధురమైన క్షణాల నడుమ.. ఓ ఆసక్తికరమైన సంఘటన. సౌతాఫ్రికాపై 52 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. ప్లేయర్లు అందరూ తమ సంబరాల్లో మునిగి ఉంటే.. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ మాత్రం గురుభక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. తనను ఈ స్థాయికి తీసుకొచ్చినం దుకు ప్రధాన కోచ్ అమోల్ మజుందార్‌కు పాదాభివందనం చేసింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హర్మన్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. గురువుపై ఆమెకు ఉన్న గౌరవాన్ని క్రికెట్ అభిమానులు కొనియాడుతూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



## భారత్ మహిళా జట్టుకు డబ్బే..డబ్బు




ముంబై: ఐసీసీ మహిళల ప్రపంచ కప్ విజేతగా నిలిచిన టీం ఇండియాకు భారత క్రికెట్ నియంత్రణ మండలి భారీ నజరానా ప్రకటించింది. దాదాపు 51 కోట్ల రూపాయలు ఇవ్వబోతోంది. ఇంతటి మొత్తాన్ని పురుషుల జట్లకు కూడా ఇప్పటివరకూ బీసీసీఐ ఇవ్వలేదు. అటు, గత ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి ఐసీసీ కూడా ప్రైజ్ మనీనీ దాదాపు మూడు రెట్ల మేర పెంచింది. ఇదే కాదు ఇంకా ఎన్నో సంస్థలు భారీగా క్యాష్ రివార్డులు అందించేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ టోర్నీలో విజేత, రన్నరప్, ఇతర జట్ల కోసం మొత్తంగా ఐసీసీ 13.88 మిలియన్ డాలర్లు (రూ.123 కోట్లు) ప్రైజ్ మనీ పూల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు, వరల్డ్‌కప్ టోర్నీతో పోలిస్తే ఇది 297 శాతం ఎక్కువ. ఇక విజేతకు ఇచ్చే ప్రైజ్ మనీ కూడా గతంతో పోలిస్తే 239 శాతం మేర పెరిగింది. 2023 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన పురుష జట్టుకు ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఇది అధికం కావడం గమనార్హం. ఉమెన్ ఇన్ బ్లూ విక్టరీపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ '1983లో కపిల్ దేవ్ టీం ప్రపంచకప్ గెలవడం ద్వారా క్రికెట్‌లో కొత్త శకాన్ని తీసుకొచ్చారు. నేటి మహిళలు కూడా అదే ఉత్సాహం కొనసాగించారు. సెమీఫైనల్లో మా జట్టు ఆస్ట్రేలియాను ఓడించినప్పుడే మా మహిళా క్రికెట్ తదుపరి స్థాయికి చేరుకుంది అని పేర్కొన్నారు.

- రూ.50 కోట్ల ప్రైజ్ మనీతో పాటు ఇంకా మరెన్నో
- సూరత్ వ్యాపారి డైమండ్ నెక్లెస్‌లు

**సూరత్ వ్యాపారి అదిరిపోయే గిఫ్ట్**

సూరత్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజ్యసభ ఎంపీ గోవింద్ ఢోలాకియా అమ్మాయిల జట్టుకు భారీ బహుమతులు ఇవ్వబోతున్నట్టు ప్రకటించారు. అమ్మాయిల జట్టు ప్రపంచకప్ సాధిస్తే సభ్యులందరికీ వజ్రాల నెక్లెస్‌లు, సోలార్ ప్యానెళ్లు ఇవ్వాలనుకుంటున్నట్టు ఫైనల్ మ్యాచ్‌కు ముందు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాకు గోవింద్ ఢోలాకియా లేఖ రాశారు. భారత్ జట్టు విజేతగా నిలిచిన తర్వాత ఢోలాకియా తన మాటను నిలబెట్టుకున్నారు. త్వరలోనే మహిళా జట్టు సభ్యులకు డైమండ్ నెక్లెస్‌లు ఇస్తానని, వారి ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తానని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. సూరత్‌కు చెందిన ఢోలాకియా శ్రీ రామకృష్ణ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు. ఆయన గతంలో కూడా భారీ బహుమతులు ప్రకటించారు.

## ఫైనల్‌కు ముందు సచిన్‌తో చాట్: షెఫాలీ



భారత మహిళ జట్టు ఏళ్ల నిరీక్షణకు ఆదివారం తెరపడింది. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై విజయం సాధించి.. విశ్వ విజేతగా భారత్ నిలిచింది. ఈ అపూర్వ విజయంలో షెఫాలీ వర్మ కీలక పాత్ర పోషించింది. అనూహ్యంగా జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన షఫాలి వర్మ.. తనదైన బ్యాటింగ్‌తో ఆకట్టుకుంది. ఇక మ్యాచ్ అనంతరం వర్మ కొన్ని కీలక విషయాలను వెల్లడించింది. మ్యాచ్‌కు కొన్ని సెకన్ల ముందు దిగ్గజ ప్లేయర్ సచిన్ టెండూల్కర్‌తో తాను మాట్లాడిన మాటలతో అంతా మారిపోయిందని చరిత్రాత్మక గెలుపు అనంతరం షెఫాలి వెల్లడించింది. 'నేను టెండూల్కర్‌ను చూడగానే.. నాకు ఎక్కడాలేని ఉత్సాహం వచ్చింది. ఆయనతో మాట్లాడుతూనే ఉన్నాను. తన మాటలతో నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ మాస్టర్ బ్లాస్టర్‌ను చూస్తేనే మనలో స్ఫూర్తి కలుగుతుంది. ఈ గెలుపు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రశాంతంగా ఉంటే అన్నీ సాధించగలనని నాపై నాకు నమ్మకం ఉంది. నేను ఎలాంటి ఆందోళన చెందకుండా ఆటపై దృష్టిపెట్టా. జట్టులోని ప్రతి ఒక్కరూ నన్ను ప్రోత్సహించారు. ఏమీ ఆలోచించకుండా నా గేమ్ నన్ను ఆడమన్నారు. ఇక ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి ముందు సచిన్ సర్‌ను చూడగానే నేను ఏదైనా సాధించగలనని నమ్మకం వచ్చేసింది'' అని షెఫాలి చెప్పింది. ఇక షెఫాలీ వర్మ గురించి చూస్తే.. ఈమె కేవలం 15 ఏళ్ల వయస్సులోనే భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చింది. పురుషుల క్రికెట్లో ఒకప్పుడు వీరేంద్ర సెహ్వాగ్ ఎలా చెలరేగేవాడో ఉమెన్స్ టీమ్‌లో షెఫాలీ వర్మ అలాంటి పాత్రనే పోషిస్తూ ఆకర్షించింది. అయితే ప్రతీక రావల్ నిలకడగా రాణించడంతో కొంతకాలం షెఫాలీ మెరుపులు కనిపించలేదు. రావల్ గాయపడటంతో ఈ 21 ఏళ్ల హరియాణా అమ్మాయి అనూహ్యంగా జట్టులోకి అడుగుపెట్టింది. సెమీస్‌లో అంతగా రాణించని ఆమె.. ఫైనల్లో బ్యాట్, బాల్‌తో అద్భుత ప్రదర్శన చేసింది.

## ప్రపంచ కప్‌లో కడప బిడ్డ!

భారత మహిళా జట్టు ప్రపంచ కప్ విజయంలో మన తెలుగు బిడ్డ నల్లపురెడ్డి శ్రీ చరణి కూడా భాగమైంది. ఇదే ఆమెకు తొలి ప్రపంచ కప్. 9 మ్యాచుల్లో 14 వికెట్లు పడగొట్టి టాప్ 5 బౌలర్ల లో నిలిచింది. ఒకానొక దశలో స్టార్ స్పిన్నర్ దీప్తి శర్మ కూడా చేతులెత్తేసింది. ఈ దశలో డాట్ బాల్స్ వేస్తూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. కడప జిల్లా యర్రంపల్లి ఆమె స్వస్థలం. తొలుత ఆమె ఖోఖోలో జాతీయ స్థాయిలో రాణించింది. పదో తరగతి లోనే క్రికెట్‌పై మక్కువతో కెరీర్‌ను ఇటు వైపు మళ్లించింది. ముందుగా పొద్దుటూర్‌లో.. ఆ తర్వాత హైదరాబాద్ కూకట్‌పల్లిలో రంజీ మాజీ క్రికెటర్ సురేష్ పర్యవేక్షణలో ట్రైనింగ్ తీసుకుంది. మొదట్లో పేస్ బౌలర్ అయిన చరణి.. కోచ్ సురేష్ సూచనలతో ఆఫ్ స్పిన్నర్‌గా మారింది. 2023లో ముంబై వేదికగా జరిగిన టీ20 ఛాంపియన్‌షిప్ కెరీర్‌ను మలుపు తిప్పింది. ఆమె ఆటను గమనించిన ఢిల్లీ క్యాపిటల్స్ డబ్ల్యూపీఎల్ వేలంలో రూ.55 లక్షలకు కొనుగోలు చేశారు. ఫైనల్లో ముంబైపై అదరగొట్టడంతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించింది.



# ఆస్కార్‌లోనూ లాబీయింగ్..



నటీనటులకు అవార్డులకంటే దర్శకనిర్మాతల ప్రశంసలు గొప్పవని నటుడు పరేశ్ రావల్ అన్నారు. సినీ పురస్కారాల విషయంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇవే పద్ధతులు ఉన్నాయన్నారు. “నాకు అవార్డుల గురించి అంతగా తెలియదు. కానీ, నేషనల్ అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉంటుంది. ఇతర పురస్కారాలతో పోలిస్తే జాతీయ పురస్కారాల విషయంలో లాబీయింగ్ ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. ఆస్కార్ అవార్డుల్లోనూ దీనికి ఆస్కారం ఉంది. చిత్రబృందం నెట్వర్క్, కొన్ని పార్టీల ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి. చిత్రనిర్మాతలు జ్యూరీ సభ్యులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. ఇది ఫలనా దర్శకుడి సినిమా’ అని ఒక్కోసారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు” అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డుల కంటే ‘నటన బాగుందని’ ప్రశంసలు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. బిరుదులు, ట్రోఫీలకంటే దర్శకనిర్మాతల ప్రశంసలే ఎక్కువ విలువైనవని అభిప్రాయపడ్డారు. ఇక ‘వో ఛోకరీ’, ‘సర్’ సినిమాల్లో ఉత్తమ నటనకుగాను పరేశ్ 1994లో ఉత్తమ సహాయనటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు.

# ‘హీరో’యిజం తరువాతే పెళ్లట!



మ్యూజికల్ హిట్స్‌తో దూసుకుపోతున్న సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తాజాగా జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో ‘జయమ్ము నిశ్చయమ్ము రా’కు అతిథిగా హాజరై సందడి చేశారు. నీ ఎనర్జీని మ్యాచ్ చేసే హీరో ఎవరు? అన్న ప్రశ్నకు ‘చిరంజీవి’ అని సమాధానమిచ్చారు. ‘మ్యూజిక్ డైరెక్టర్ కావాలని కలలు కన్నప్పటి నుంచి నా పాటకు చిరంజీవి డ్యాన్స్ ఎప్పుడు వేస్తారని ఎదురుచూశాను. ఇప్పటికీ చిరంజీవి నా పాటకు డ్యాన్స్ వేస్తే ఆశ్చర్యపోయి చూస్తుంటాను. ఆయన ఎనర్జీ మరో లెవెల్. వర్ణించలేం’ అన్నారు. ఇండస్ట్రీకి వచ్చాక మర్చిపోలేని సంఘటన ఏది? అన్న ప్రశ్నకు.. ‘మనం ఏదైనా బలంగా కోరుకుంటే నెరవేరుతుందని నమ్ముతా. నాకు ఇళయరాజా దేవుడితో సమానం. ఒక్కసారైనా ఆయన్ని చూడాలి అనుకునేవాడిని. అలాంటిది గతేడాది నా స్టూడియోకు వచ్చారు. ఆరోజును ఎప్పటికీ మర్చిపోలేను’ అన్నారు. ఏ పాట కంపోజ్ చేయడానికి ఎక్కువ సమయం పట్టింది? అన్న ప్రశ్నకు ‘ఆర్య సినిమాలో ‘అ అంటే అమలాపురం..’ పాటకు సమయం పట్టింది. దీనికంటే ముందు ‘వంగతోట మలుపు కాడా..’ అనే పాట కంపోజ్ చేశాను. ఆ సాంగ్ విని సుకుమార్ అలాంటి పాటే కావాలన్నారు. రెండూ సూపర్ హిట్ అయ్యాయి’ అన్నారు. ఫస్ట్ హీరో అవుతావా..? పెళ్లి చేసుకుంటావా? అన్న ప్రశ్నకు –హీరో అవుతాను. స్క్రిప్టులు వస్తున్నాయి. ఏదైనా కథ నాకు నచ్చితే ఓకే చెబుతాను అన్నారు.

# పబ్లిక్‌లో వాళ్లపేర్లు చెప్పలేను



రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం ‘ది గర్ల్‌ఫ్రెండ్’. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్రలో 7న ఆడియన్స్ ముందుకొస్తోంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. మీ తర్వాతి తమిళ చిత్రం ఏంటి? “ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్స్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలావరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా”. మీ గర్ల్ ఫ్రెండ్ ఎవరు? “నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారు”. మహేశ్ బాబులో మీకు నచ్చేది ఏది? “సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉంది”. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించింది? “ది గర్ల్ ఫ్రెండ్ మూవీయే”.

## వచ్చేవారంలో
# ఓటీటీకి డ్యూడ్

ప్రదీప్ రంగనాథన్ తాజా హిట్ చిత్రం డ్యూడ్. దీపావళి కానుకగా థియేటర్స్‌లో అలరించడానికి వచ్చిన సినిమా ఎట్టకేలకు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోకి రావడానికి రెడీ అయ్యింది. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం నవంబర్ 14న తమిళం, తెలుగు, హిందీ, కన్నడ మరియు మలయాళ భాషలలో నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చే అవకాశముంది. నెట్‌ఫ్లిక్స్ ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఈ వార్త నిజమేనని టాక్. అన్నట్టు ఈ సూపర్‌హిట్ చిత్రంలో మమితా బైజు (ప్రేమలు ఫేమ్) కథానాయికగా నటించింది. కాగా ఈ చిత్రం రెండవ వారంలోనే రూ.100 కోట్ల గ్రాస్ మార్కును దాటిన సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమాకి సాయి అభ్యంకర్ సంగీతం అందించాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ మరో హిట్‌గా కోలీవుడ్‌లో అందుకున్నారు. తమిళ సీనియర్ హీరో ఆర్ శరత్‌కుమార్ ఆసక్తికరమైన పాత్రను పోషించగా, నేహాశెట్టి ఈ సినిమాలో అతిథి పాత్రలో కనిపించారు.

# సైన్స్ ఫిక్షన్‌తో రానున్న చాందిని



దర్శకుడు తరుణ్ భాస్కర్ క్లాప్‌తో చాందినీ చౌదరి, సుశాంత్ యాష్కీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం ఘనంగా ప్రారంభమైంది. వికాస్ దర్శకత్వం వహిస్తున్న సైన్స్ ఫిక్షన్ డార్క్ కామెడీ జానర్ చిత్రాన్ని సహచారి క్రియేషన్స్ బ్యానర్‌పై సృజన గోపాల్ నిర్మిస్తున్నారు. ఈరోజు జరిగిన ముహూర్తపు కార్యక్రమానికి దర్శకుడు తరుణ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై, తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. లాంచింగ్ ఈవెంట్‌లో గీతా భాస్కర్, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ ఈ సినిమా కాన్సెప్ట్ యునీక్‌గా ఉందని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాత సృజన గోపాల్ మాట్లాడుతూ ఈ చిత్రం ద్వారా సినీ పరిశ్రమకు ఒక కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేయబోతున్నామన్నారు. సైన్స్ ఫిక్షన్, డార్క్ కామెడీతోపాటు సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని, ప్రేక్షకులు ఊహించని ఒక సూపర్ హీరోని పరిచయం చేస్తున్నామని పేర్కొన్నారు. చిత్రంలో జీవన్‌కుమార్, అజయ్ ఘోష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. పవన్ సంగీతం అందిస్తుండగా, జితిన్ సినిమాటో గ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నవంబర్ చివరిలో హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. త్వరలోనే చిత్ర కాన్సెప్ట్ వీడియోను విడుదల చేయనున్నట్టు యూనిట్ ప్రకటించింది. సైన్స్ ఫిక్షన్‌తో రానున్న చాందిని

దర్శకుడు తరుణ్ భాస్కర్ క్లాప్‌తో చాందినీ చౌదరి, సుశాంత్ యాష్కీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం ఘనంగా ప్రారంభమైంది. వికాస్ దర్శకత్వం వహిస్తున్న సైన్స్ ఫిక్షన్ డార్క్ కామెడీ జానర్ చిత్రాన్ని సహచారి క్రియేషన్స్ బ్యానర్‌పై సృజన గోపాల్ నిర్మిస్తున్నారు. ఈరోజు జరిగిన ముహూర్తపు కార్య క్రమానికి దర్శకుడు తరుణ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై, తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. లాంచింగ్ ఈవెంట్‌లో గీతా భాస్కర్,చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ ఈ సినిమా కాన్సెప్ట్ యునీక్‌గా ఉందని, చిత్ర బృందానికి శుభా కాంక్షలు తెలిపారు. నిర్మాత సృజన గోపాల్ మాట్లాడుతూ ఈ చిత్రం ద్వారా సినీ పరిశ్రమ కు ఒక కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేయబోతు న్నామన్నారు. సైన్స్ ఫిక్షన్, డార్క్ కామెడీతో పాటు సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని, ప్రేక్షకులు ఊహించని ఒక సూపర్ హీరోని పరిచయం చేస్తున్నామని పేర్కొన్నారు. చిత్రంలో జీవన్‌కుమార్, అజయ్ ఘోష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. పవన్ సంగీతం అందిస్తుండగా, జితిన్ సినిమాటో గ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నవంబర్ చివరిలో హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. త్వరలోనే చిత్ర కాన్సెప్ట్ వీడియోను విడుదల చేయనున్నట్టు యూనిట్ ప్రకటించింది.

# ఎమ్మెస్వీపీజీ క్లైమాక్స్‌లో చిరు



మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో “మన శంకర వరప్రసాద్ గారు” అనే ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఈ సినిమాలో మరో హీరో వెంకటేష్ కనిపించబోతున్న సంగతి తెలిసిందే. ముగింపు దశలో ఉన్న సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. మెగాస్టార్‌తో పాటు ఫైటర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహి స్తున్నారు. కాగా ఈ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని టీమ్ చెబు తుంది. ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. ‘ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది’ అన్నారు. ఇక సాహు గారపాటి, సుస్మిత సంయుక్తంగా సినిమాని నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార వైవిధ్యమైన పాత్ర చేస్తోంది.

# డ్రాగన్.. యూరప్ షెడ్యూల్‌కు రెడీ



ప్రశాంత్ నీల్ –ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమాపై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. అయితే.. తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ యూరప్ షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నాడట. యూరప్ లో హీరోపై యాక్షన్ సీన్స్‌ను షూట్ చేయనున్నారు. యాక్షన్ సీన్స్‌తోపాటు ఓ సాంగ్‌ను కూడా షూట్ చేస్తారని తెలు స్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ డ్యూయెల్ పాత్రలో నటిస్తున్నాడు. ఫ్లాష్ బ్యాక్‌లో వచ్చే రెండో పాత్ర తాలూకు సీన్స్‌నే ఈ షెడ్యూల్‌లో తీస్తారట. ఐతే, ‘డ్రాగన్’ సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే సినిమా స్క్రిప్ట్ కోసం చాలా టైమ్ తీసు కున్నాడు. ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందన్న అంచనాలున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నారు.